విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శనివారం 12 అక్టోబరు 2024 — 8 పేజీలు

శరవేగంగా అభివృద్ధి పనులు

ఆర్టీసీ బస్సులు ప్రారంభోత్సవంలో మంత్రి

విశాలాంధ్ర-వినుకొండ: టీడీపీ ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టుదలతో రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టిసి డిపోలో నూతనంగా మంజూరైన రెండు ఇంద్ర బస్సులు, నాలుగు ఎక్స్‌ప్రెస్ బస్సులను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా గ్యారేజీలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ. నూతన ప్రభుత్వం ఏర్పడగానే అభివృద్ధి పనులు శరవేగంతో ముందుకు సాగుతున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీకి 1450 కొత్త బస్సులు సమకూర్చినట్లు తెలిపారు. ఒకేసారి రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి రూ.4వేలు చొప్పున పెన్షన్ పెంచి ఇస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని, నూతన ప్రభుత్వం ఏర్పడగానే డీఎస్సీ ద్వారా వందల సంఖ్యలో ఉద్యోగ కల్పన జరిగిందన్నారు. ఇక పేదల కడుపు కొట్టిన జగన్ ప్రభుత్వం, నూతన ప్రభుత్వం ఏర్పడగానే 175 అన్నా క్యాంటీలను ఏర్పాటు చేసి పేదల కడుపు నింపుతుందన్నారు. విజయవాడ వరద బీభత్సాన్ని అధిగమించేందుకు. యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఉద్యోగులను, కార్మికులను రప్పించి వరద బాధితులను ఆదుకున్నారన్నారు. ఇక వినుకొండ ఆర్టిసి డిపో రూపు రేఖలు మార్చివేసి మోడల్ బస్టాండ్‌గా తీర్చిదిద్దేందుకు, అలాగే ఇండోర్ స్టేడియం నిర్మాణాలకు స్థానిక ఎమ్మెల్యే జీవీ మిగతా 2 లో

నేటి అలంకారం శ్రీరాజరాజేశ్వరీదేవి



విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్): శరన్నవరాత్రి మహోత్సవాల్లో శ్రీకనకదుర్గాదేవి చిరునవ్వులతో శ్రీరాజరాజేశ్వరిదేవిగా భక్తులకు దర్శన భాగ్యాన్ని అనుగ్రహిస్తుంది. చెరుకుగడను వామ హస్తముతో ధరించి, దక్షిణ హస్తముతో అభయాన్ని ప్రసాదిస్తూ, శ్రీషోడశాక్షరీ మహామంత్ర స్వరూపిణిగా శ్రీచక్రరాజ దేవతగా వెలుగొందే శ్రీరాజరాజేశ్వరి దేవిని దర్శించి, అర్చించడమువలన సర్వ శుభములు కలుగును. దసరా ఉత్సవాల సంపూర్ణ పుణ్యాన్ని అందరికీ అందింపచేసే అపరాజితాదేవిగా, చల్లనితల్లిగా దుర్గమ్మ శ్రీరాజరాజేశ్వరీ దేవి అలంకారంలో దర్శనం ఇస్తుంది. దుర్గమ్మను సేవించి జీవితాన్ని ధన్యత గావించుకుందాము, సకల శుభాలు, విజయాలు శ్రీఅమ్మవారి దివ్యదర్శనం ద్వారా మనకు లభిస్తాయి.

గంజాయి రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు

- 28 కిలోల గంజాయి సీజ్
- జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు

2 లో..

ఉత్సవ ఏర్పాట్లను కమిషనర్ పరిశీలన

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర శుక్రవారం దసరా నవ రాత్రుల ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. సీతమ్మ పాదాలు దగ్గర ఏర్పాటు చేసిన రెడ్ క్లాత్ కన్వేయర్ బెల్ట్ పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెడ్‌క్లాత్ ఘాట్లపైన ఎక్కడ కనిపించకుండా పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని అక్కడ విధులు నిర్వహిస్తోన్న సిబ్బందిని ఆదేశించారు. దసరా నవరాత్రుల ఉత్సవాల్లో అమ్మవారి దర్శనానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నగర పాలక సంస్థ చేపట్టిన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అధికారులను పర్యవేక్షించాలని ఆదేశించారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ తాత్కాలిక మరుగుదొడ్ల నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, యాత్రికులకు తాగునీటి సరఫరాలో యాత్రికులు ఇబ్బంది పడకుండా క్యూ లైన్లు వద్దనే అందించాలని ఆదేశించారు. ప్రజలు కమిషనర్ దృష్టికి తెచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఎస్సీ వర్గీకరణ చేసే శక్తినివ్వాలి: డొక్కా — 2 లో...

అంధులకు జాతీయ పురస్కారాలు ప్రదానం — 3 లో...

ఎస్సీ వర్గీకరణ క్రిమిలేయర్ అడ్డుకుందాం — 7 లో...

వరద బాధితుల కోసం భారీగా విరాళాలు — 8 లో...

శ్రీవైష్ణవి జూనియర్ కళాశాల

గుర్తింపు రద్దు చేయాలి

అచ్యుత్‌ను పరామర్శించిన విద్యార్థి సంఘాల నాయకులు

విశాలాంధ్ర-విజయవాడ: విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న ఎస్వీఆర్‌కే అండ్ శ్రీ వైష్ణవి విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మానసిక ఒత్తిడితో ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి చేబోయిన అచ్యుత్‌ను విద్యార్థి సంఘాల నాయకులు పరామర్శించారు. విద్యార్థికి సర్టిఫికెట్లు ఇవ్వకుండా మానసికంగా హింసించటంతో ఈ నెల 5వ తేదిన ఏలూరు నగరంలోని ఎస్వీఆర్‌కే అండ్ శ్రీవైష్ణవి జూనియర్ కళాశాలకు చెందిన అచ్చుత్ ఆత్మహత్యకు ప్రయత్నించాడు. దీనిని గమనించిన చుట్టుప్రక్కల వారు అచ్యుత్‌ని స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉందని ప్రభుత్వ వైద్యశాలకు తరలించాలని సూచించటంతో విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. స్థానిక ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ప్రక్కన ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చేబోయిన అచ్చుత్‌ని శుక్రవారం విద్యార్థి యువజన సంఘాల నాయకులు కలిసి పరామర్శించి అతనికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం.సాయి కుమార్, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఐ.రాజేష్, పీడీఎస్‌యూ ఏలూరు జిల్లా అధ్యక్షుడు కాకినాని, యువజన కాంగ్రెస్ నాయకులు సతీష్ రాయల్, వైసీపీ విద్యార్థి విభాగం కన్వీనర్ వైవీ.శివరాం మాట్లాడుతూ కొంతకాలంగా ఏలూరు నగరం ఎన్ఆర్ పేటలోని ఎస్వీఆర్‌కే అండ్ శ్రీ వైష్ణవి విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.మురళీమోహన్ ఆగడాలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయని అందుకు నిదర్శనమే అచ్యుత్ ఆత్మహత్య ప్రయత్నం అన్నారు. మురళీమోహన్‌పై పోలీస్ స్టేషన్‌లో గతంలో కేసులు నమోదయ్యాయని చెప్పారు. దూరవిద్యకి కోసం ఆచార్య నాగార్జున, ఆంధ్ర విశ్వవిద్యాలయాల పరీక్షలకి సంబంధించి పెద్ద ఎత్తున మాస్ కాపీయింగ్ పాల్పడే సెంటర్‌గా మిగతా 2 లో

భారత్-జింబాబ్వే సంబంధాలు

మరింత బలోపేతం

- జింబాబ్వే రాయబారి స్టెల్లా నోకోమో
- విజ్ఞాన్స్ వర్సిటీని సందర్శించిన ప్రతినిధులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్: భారత్-జింబాబ్వే దేశాల మధ్య అకడమిక్, పరిశోధనలు, అగ్రికల్చర్ రంగం విభాగంలో టెక్నాలజీతోపాటు పరస్పర అవగాహన సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయని భారత దేశంలో జింబాబ్వే రాయబారి స్టెల్లా నోకోమో అన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో అకడమియాతో పాటు దౌత్యపరమైన అంశాల గురించి శుక్రవారం ఆమె చర్చించారు. ఈ సందర్భంగా జింబాబ్వే రాయబారి స్టెల్లా నోకోమోతో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, వివిధ విభాగాల డీన్లు, అధిపతులతో ఆమె ప్రత్యేక సమావేశమయ్యారు. విద్య, పరిశోధనలతో పాటు సాంస్కృతిక మార్పిడి, అగ్రికల్చర్ టెక్నాలజీ, పరస్పర సహకార అవకాశాల అన్వేషణ వంటి అంశాల గురించి చర్చించారు. ఉమ్మడిగా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ఇరువురి మధ్య భాగస్వామ్యం పటిష్టమవ్వడంతో పాటు విద్యాపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చని స్టెల్లా నోకోమో అన్నారు. దీని ద్వారా విద్యార్థులకు, అధ్యాపక సిబ్బందికి అపారమైన ప్రయోజనాలు చేకూరుతాయని వెల్లడించారు. అనంతరం వర్సిటీలోని రోబోటిక్, త్రీడీ ప్రింటింగ్ ల్యాబ్, అగ్రికల్చర్ ఫామ్ తదితర డిపార్ట్‌మెంట్లను సందర్శించారు. యూనివర్సిటీలో ఉన్న 152 మంది జింబాబ్వే విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై వారికి అందిస్తున్న వసతులపై సంతోషం వ్యక్తం చేశారు. వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ స్టూడెంట్స్, ఫ్యాకల్టీ ఎక్స్చేంజ్, అకడమిక్, పరిశోధన, కన్సల్టెన్సీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రామ్స్‌ను అభివృద్ధి చేసుకోవడానికి అవగాహన ఒప్పందం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. వీటితో పాటు జాయింట్ మాస్టర్స్, పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్, సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లకు కూడా కృషి చేయాలని కోరారు.

మొదటి పేజీ తరువాయి

శరవేగంగా అభివృద్ధి పనులు

ఆంజనేయులు నిధులు అడిగారని, ముఖ్యమంత్రితో మాట్లాడి వెంటనే నిధులు మంజూరు చేస్తారన్నారు. రానున్న దీపావళి నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్ల బటన్ నొక్కుడు అంటూ కాలయాపన చేశారని, వైకాపా నిలిపివేసిన అభివృద్ధి పనులన్నీ నేడు టిడిపి ప్రభుత్వం పూర్తి చేస్తున్నది అన్నారు. కేంద్ర సహకారంతో పోలవరం ప్రాజెక్టు తో సహా పలు భారీ అభివృద్ధి పనులు జరుగుతాయి అన్నారు. ఎమ్మెల్యే జివి మాట్లాడుతూ. వినుకొండ ఆర్టీసీ డిపోను 15 కోట్లతో మోడల్ బస్టాండ్‌గా తీర్చిదిద్దేందుకు నిధులు కోరిన వెంటనే మంత్రి హామీ ఇచ్చారని ఈ సందర్భంగా అన్నారు. అలాగే స్థానిక ఎన్.ఎస్.పి. స్థలంలో ఐదు కోట్లతో ఇండోర్, అవుట్డోర్ స్టేడియం నిర్మించనున్నట్లు జీవి తెలిపారు. జగన్ రెడ్డి హయాంలో అంతా విధ్వంసం తప్ప, ఢిల్లీ నుండి ఒక్క రూపాయి నిధులు రాలేదన్నారు. నేడు చంద్రబాబు ఢిల్లీ వెళ్లి పోలవరం పనులకు అడ్వాన్స్ నిధులు, అమరావతి ఔటర్ రింగ్ రోడ్డుకు అనుమతులు తెచ్చారన్నారు. జగన్ రెడ్డి హయాంలో విదేశీ పరిశ్రమలన్నీ పారిపోయాయని, నేడు మరల బాబు కృషి పట్టుదల చూసి ఆ కంపెనీలన్నీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయన్నారు. జగన్ రెడ్డి ఉన్మంతకాలం సైకో పాలన తో పాటు 14 లక్షల కోట్ల అప్పులు మిగిల్చి వెళ్లిపోయాడని జీవి అన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు మాట్లాడుతూ. కోట్లాది రూపాయల విలువైన ముప్పావు ఎకరాల ఆర్టిసి డిపో స్థలం ఉందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్టాండ్ ను అభివృద్ధి పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మోడల్ బస్టాండ్ తీర్చిదిద్దేందుకు నిధులు విడుదల చేసేందుకు అంగీకరించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి గ్యారేజీ ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఆర్టీసీ స్థానిక ఉన్న తాధికారులు ఘన స్వాగతం పలికారు. అలాగే ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మంత్రిని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, బిజెపి నాయకులు ఎం.రమేష్., ఆర్టీసీ ఈ.డి. గిడుగు వెంకటేశ్వరరావు, ఆర్.ఎం. శ్రీనివాసరావు, డిపో మేనేజర్ జవ్వాది నాగేశ్వరరావు, ఈ.యు. నాయకులు పి.సాంబశివరావు, ఎస్కే ఖాజా , టిడిపి నాయకులు, ఆర్టీసీ అధికారులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శ్రీవైష్ణవి జూనియర్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

ఎస్‌వీఆర్‌కే కళాశాలకి పేరు ఉందన్నారు. విద్యార్థి ఆత్మహత్య ప్రయత్నంకి ప్రేరేపించిన కరస్పాండెంట్ మురళీమోహన్ పైన ఇప్పటిదాకా కేసు నమోదు చేయకపోవడం పట్ల పెద్ద ఎత్తున అనుమానాలు వస్తున్నాయన్నారు. వెంటనే మురళీమోహన్ పైన క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విజయవాడ ఆసుపత్రిలో విద్యార్థి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుంటే కనీసం ప్రభుత్వం నుంచి గాని అధికారులు నుంచి గాని ఎటువంటి స్పందన లేదన్నారు. ముఖ్యంగా కళాశాల యాజమాన్యం ఇప్పటివరకు విద్యార్థి పరిస్థితి ఎలాఉందోనని పట్టించుకోకపోవటం చాలా దారుణమం అన్నారు. విద్యార్థి భవిష్యత్తుకు ప్రభుత్వం భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం కళాశాలలో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒకే భవనంలో 5 రకాల విద్యాసంస్థలు, వసతి గృహాన్ని నిర్వహిస్తున్నా అధికారులకు కనబడడం లేదా? అని ప్రశ్నించారు. కరస్పాండెంట్ పై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి అతన్ని శిక్షించేంతవరకు విద్యార్థి, యువజన సంఘాలుగా ఈ పోరాటం కొనసాగిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నాయకులు సాదిక్ బాబు, రంజిత్, పీడీఎస్‌యూ ఏలూరు నగర అధ్యక్షుడు ఎం.క్రాంతి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోరుతూ మంత్రికి వినతి

విశాలాంధ్ర-వినుకొండ: శుక్రవారం వినుకొండ ఆర్టిసి డిపోలో నూతన బస్సులు ప్రారంభోత్సవం సందర్భంగా డిపోకు విచ్చేసిన ఆర్టీసీ ఈడి. వెంకటేశ్వరరావుకు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పి సాంబశివరావు. ఎస్కే కాజా తదితరులు అందజేశారు. 1/19 సర్క్యులర్ అమలు చేయాలని, మంత్లీ ఇన్సెంటివ్, టైర్ రిమూవల్ మిషన్, వెల్డింగ్ మిషన్, టీమ్ ఛార్జర్స్, కవర్ లు ,ప్రింటర్లు,డి. ఎం..ఆఫీసులో పి. డి .సూపర్ వైజర్ నియమించాలని, విజయవాడ బస్సు లకు ఔట్ సోర్సింగ్ బుకింగ్ ఏర్పాటు, భోజనాల శాల ఏర్పాటు చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు.

నగర ప్రజలకు డేగల దసరా శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దసరా పండుగ సందర్భంగా గుంటూరు నగర ప్రజలకు శుభాకాంక్షలు అని గుంటూరు నగర టిడిపి అధ్యక్షులు డేగల ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నవరాత్రి పండుగ మనలో ఆనందాన్ని.. ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి విజయం సాధించడమే దసరా ప్రధాన సందేశమని అన్నారు.

చంద్రబాబుకు ఎస్సీ వర్గీకరణ చేసే శక్తినివ్వాలి: డొక్కా

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎస్సీ వర్గీకరణ చేసే శక్తినివ్వాలని దుర్గా దేవిని కోరుకున్నట్లు మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ తెలిపారు. దుర్గాష్టమి సందర్భంగా శుక్రవారం అరండ ల్‌పేటలోని శివాలయంలో దుర్గా దేవికి పట్టు వస్త్రా లను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జరగాలని కోరుతూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించానని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు చంద్రబాబు పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటించారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరీలు

ఈ అంశంలో సహకారం అందిస్తామన్నారని వివరించారు. వర్గీకరణ అమలు జరిగితే దళితులు అన్నివిధాలా అభివృద్ధి చెందుతారన్నారు. వర్గీకరణకి మాల సోదరులు పెద్ద మనస్సుతో సహకరించాలని దుర్గామాతను వేడుకున్నట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని దేవాలయాలను సందర్శించి ఎస్సీ వర్గీకరణ జరిగేలా దేవుళ్లను కోరుకోనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలతో త్వరలో సెమినార్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు పుసులూరి విజయ్, కాపు రాష్ట్ర నాయకులు మాదా రాధా, రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు కొండముది భగవాన్ దాస్, ఎస్సీ మోర్చా నాయకులు దర్శనపు శ్రీనివాస్, బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సిరిపురపు శ్రీధర్, రామకృష్ణ, మాదిగ జన సేవా సమితి నాయకులు అత్తోట జోసఫ్, దాసరి జాన్ బాబు, పరంగి సత్యరాజు, కడియం జేమ్స్, జనసేన పార్టీ నాయకులు పాలకాయల వెంకట్, తెలుగు యువత నాయకులు భీక్కు నాయక్, సామాజిక సేవా కార్యకర్త బీకే రావు, టీడీపీ నాయకులు డోకిపర్రు శేషగిరి, వెంకట్రావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి సహకరించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట : రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లాతో పాటు డివిజన్ కేంద్రమైన నరసరావుపేట నియోజకవర్గానికి సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలకు వెళ్లే మార్గాలలో చప్టాలు ఉన్నాయని తెలిపారు. భారీ వర్షాలు, వాగులు పొంగే సమయాలలో చప్టాలు ప్రమాదకరంగా మారాయన్నారు. చప్టాలుగా ఉన్న వాటిని హైలెవల్ బ్రిడ్జిలుగా మార్చేందుకు నిధులు కేటాయించాలన్నారు. గత వైసీపీ పాలనలో రోడ్లను ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. చప్టాలు ప్రమాదకరంగా ఉన్నా వాటిని బ్రిడ్జిలుగా మార్చే పనులు చేపట్టలేదన్నారు. తమ ప్రతిపాదనలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు.

పాత కక్షలతో ఇరువర్గాల ఘర్షణ

విశాలాంధ్ర-దాచేపల్లి : వడియరాజుల కాలనీలో పాత కక్షల నేపథ్యంలో ఇరువర్గాలు తీవ్ర ఘర్షణకు పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గుంజా శివ, మహంకాళి నారాయణ వర్గీయుల మధ్య పాత గొడవలు ఉన్నాయి. ఈ క్రమంలో ఉభయులు రాళ్ళు, కర్రలతో దాడులకు దిగి కొట్టుకున్నారు. తీవ్రగాయాలైన ఇరువర్గాలు చికిత్స నిమిత్తం గురజాల ప్రభుత్వాసుపత్రికి వెళ్ళారు. శుక్రవారం అక్కడి నుంచి వచ్చిన రెండు ఫిర్యాదుల మేరకు ప్రధాన నిందితులు శివతో పాటు 8 మంది, నారాయణతో పాటు 9 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పాపారావు తెలిపారు.

వంటనూనె సబ్సిడీ కౌంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-నరసరావుపేట : పట్టణంలోని మల్లమ్మ సెంటర్‌లో గల విజయ గణపతి ఆయిల్ మర్చంట్స్, శివుని బొమ్మ సెంటర్‌లో గల మహాలక్ష్మి రోటరీ ఆయిల్స్‌లో వంట నూనెల ప్రత్యేక కౌంటర్‌ను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పండుగ సందర్భంగా ప్రజలకు వంట నూనెలను తక్కువ ధరలకు పంపిణీ చేసేందుకు ఈ కౌంటర్‌లను ప్రారంభించామన్నారు. ఈ కౌంటర్‌లో పాకెట్ పామాయిల్ ధర రూ.110, సన్ ఫ్లవర్ ఆయిల్ పాకెట్ ధర రూ.124లకు విక్రయించడం జరుగుతుందని కౌంటర్‌లో తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి 3 పాకెట్లు పామాయిల్, 1 పాకెట్ సన్ ఫ్లవర్ ఆయిల్ ఇస్తారన్నారు.

ఉరుసు మహోత్సవానికి లోకేష్‌కు ఆహ్వానం

విశాలాంధ్ర-మంగళగిరి : హజరత్ పీరానేపీర్ దస్తగీర్ మహబూబ్ సుభాని అవులియా 72వ ఉరుసు మహోత్సవానికి విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు ఉండవల్లిలోని నివాసంలో శుక్రవారం ఉరుసు మహోత్సవ ఆహ్వాన పత్రికను



హజరత్ షేక్ షబ్బీర్ భాష తాజ్ పుల్ ఖద్రీ, 101 దర్గా ముజ్ వర్‌ము అంద జేశారు. 101 దర్గాలున్న అతి మహ పుణ్యస్థలమైనా తాడికొండ మండలం నిడుముక్కల గ్రామంలో ఈ నెల 14వ తేది గుసుల్, చందనం పూయుట, 15వ తేది గంధం, రాత్రి 8 గంటలకు అలాగే అన్న సంతర్పణ కార్యక్రమం, 16వ తేది దీపారాధన జరుగుతుందని హజరత్ షేక్ షబ్బీర్ భాష తాజ్ పుల్ ఖాద్రి, 101 దర్గా ముజావర్ అండ్ ముతవల్లి తెలియజేశారు. యావన్మంది భక్తులు మహోత్సవంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కార్డియాక్ కేర్‌లో బెంచ్‌మార్క్ సృష్టించిన ఎన్ఆర్ఐ

విశాలాంధ్ర-మంగళగిరి : గత నెల 30వ తేదీన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న 75 సంవత్సరాల వృద్ధునికి అత్యాధునిక ప్రక్రియ వినియోగించుకుని గుండె రక్త

నాళాల్లోని కాల్షియంను సమర్థవంతంగా తొలగించి స్టంట్ అమర్చడం జరిగిందని వైద్యులు తెలిపారు. ఆర్బిటల్ అథెరెక్టమీ నిర్వహించి కాల్షియం మోడీఫికేషన్ చేయడం జరిగింది. గుండెలోని మూడు రక్తనాళాల్లో జబ్బు తీవ్రత అధికంగా ఉండటంతో కరోనరీ ఆర్టరీ బైపాస్ గ్రాఫ్టింగ్ చేయించుకోవాలని మొదట సూచించినా, చాకచక్యంతో వ్యవహరించి ఈ అధునాతన సాంకేతికతతో సీఏబీజీకి బదులుగా విజయవంతంగా స్టెంటింగ్ ప్రక్రియ జరిగిందన్నారు. కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ జాన్ సతీష్ మార్గదర్శకత్వంలో డాక్టర్ కృష్ణప్రసాద్, డాక్టర్ తిరుపతిరావు కాంప్లెక్స్ ఇంటర్వెన్షన్ విజయవంతంగా నిర్వహించారు. ఇలాంటి క్లిష్టతరమైన, అధునాతన వైద్య విధానాలు ప్రజలకు ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా ఈ అధునాతన చికిత్సలు చాలా తక్కువ లేదా ఖర్చు లేకుండా అందించబడతాయని, అత్యాధునిక సంరక్షణ అందరికీ అందుబాటులో ఉంచుతున్న ఎన్ఆర్ఐ మేనేజ్‌మెంట్ కృషిని రోగులు, వారి కుటుంబీకులు కొనియాడారు.

గంజాయి రవాణా చేస్తున్న
అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు

తనిఖీ చేయగా అందులో సుమారు 28కేజీల గంజాయి లభ్యమవ్వ డంతో ఆత్కూరు

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : సులభ సంపాదన మోజులో పడి గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నిందితులను ఆత్కూరు పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారని విలేకరుల సమావేశంలో కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు వెల్లడించారు. ఈ కేసులో నిందితుల వద్ద నుండి 28 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నార న్నారు. కృష్ణాజిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీ విస్తృతంగా నిర్వహించాలన్నారు. గత నెల 8వ తేదీన తేలప్రోలు సమీపంలో హైవేపై పెట్రోలింగ్ విధుల్లో ఉన్న పోలీసులను చూసి స్కూటీ వదిలేసి ఇద్దరు వ్యక్తులు పారిపోవడంతో అను మానంతో స్కూటీపై ఉన్న రెండు బ్యాగులను పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చేపట్టారు. కేసు దర్యాప్తు లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను గుర్తించి ముద్దాయిలను శుక్రవారం అరెస్టు చేశారు. మొత్తం ఇందులో నిందితులు 6గురు ఉండగా వీరిలో నలుగురు కేరళ రాష్ట్రంకు చెందినవారని, మరో ఇద్దరు ఒరిస్సాలోని కోరాపుట్ జిల్లాకు చెందిన వారన్నారు.

గంజాయి రవాణా చేసేది ఇలా ఇందులో ప్రధాన నిందితుడైన నియాజ్ (34 సం.లు) కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్‌కి చెందినవాడని, గత నెల 20వ తేదీన సాధిక్ (22సం.లు). మరియు ధనుష్ (20సం.లు) అను ఇద్దరికి ఒక స్కూటీ ఇచ్చి ఒరిస్సాలోని కోరాపుట్ ప్రాంతానికి పంపాడు. అక్కడి వారు సాదు మాజీ(37 సం.లు) హేమంత్ కిలో(27సం.లు) అనే వారి వద్ద సుమారు 28 కేజీల గంజాయి కొనుక్కొని అదే స్కూటీపై తిరిగి కేరళ బయలుదేరారు. వారు హైవేపై వస్తుండగా కృష్ణాజిల్లా తేలప్రోలు వద్దకు వచ్చేసరికి పెట్రోలింగ్ డ్యూటీలో ఉన్న ఆత్కూరు పోలీసు స్టేషన్ ఎస్ఐ తన సిబ్బందితో వాహనాలు ఆపుతున్నారని గమనించి స్కూటీని అక్కడే వదిలేసి పక్కన పొలాల్లోకి పారిపోయారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గన్నవరం డీఎస్పీ చలసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ సిఐ దర్యాప్తు చేపట్టి నిందితుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. కేరళకు చెందిన నలుగురు ముద్దాయిలు గంజాయి సరఫరా చేసిన ఒరిస్సాలోని కోరాపుట్ జిల్లాలోని మావోయిస్టు ప్రభావం ఉన్న గిరిజన ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మొత్తం ఆరుగురిని అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు.

'డాక్టర్ శరణ్స్ దంత వైద్యశాల' ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరులోని శ్రీనివాసరావుపేట 7వ లైన్‌లో ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ డి. జయ శరణ్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా స్థాపించిన 'డాక్టర్ 'శరణ్స్ దంత వైద్యశాలను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి శుక్రవారం అట్ట హాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ప్రాంగణంలో కల్పించిన సౌకర్యాలను కలియ తిరిగి పరిశీలించారు. అనంతరం పేదలను దృష్టిలో పెట్టుకుని వైద్య సేవలు చేయాలని డాక్టర్ జయశరణ్ రెడ్డిని కోరారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ రూట్ కెనాల్ చికిత్సల్లో అనుభవం గడించిన డాక్టర్ జయ శరణ్ రెడ్డి ఆధునిక వైద్య పరికరాలతో నూతనంగా డాక్టర్ శరణ్స్ దంత వైద్యశాలను ప్రారంబించడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ దంతాల పరిరక్షణలో ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి రావటం, ఆధునిక చికిత్స విధానాలతో సులభంగా, త్వరగా దంతాల సమస్యలను పరిష్కరించుకో గలుగుతున్నారన్నారు. ఈ ప్రారంభోత్సవంలో జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి, డాక్టర్ బూసిరెడ్డి నరేందర్ రెడ్డి, డాక్టర్ యర్ర నాగేశ్వరరావు, మానవత చైర్మన్ పావులూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మున్నంగిలో కూచిపూడి నృత్యాలు

విశాలాంధ్ర-తెనాలి : కొల్లిపర మండలం మున్నంగి గ్రామంలో నిర్వహిస్తున్న దేవీశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం తెనాలికి చెందిన నర్తనశాల నృత్య అకాడమి వారిచే ప్రదర్శించిన కూచిపూడి సాంప్రదాయ నృత్యాలు, జానపద నృత్యాలు ప్రేక్షకులను ఆనంద డోలికలలో ముంచెత్తాయి. రాత్రి 12 గంటల వరకు 30 మంది బాలికలు, నృత్య గురువు ప్రజ్ఞులు నాట్య ప్రదర్శనలను రసవత్తరంగా ప్రదర్శించారు. నాట్య గురువు ప్రజ్ఞ చేసిన "మహిషాసుర మర్దిని" "శివస్తుతి" నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించాయి. బాలలు ప్రదర్శించిన వినాయకకేతం, బ్రహ్మాంజలి, బ్రోచేవారెవరురా, తిల్లానా, విన్నపాలు వినవలె వంటి నృత్యాలు, సుగాలి, కోయ, జానపద నృత్యాలు విశేషంగా అలరించాయి. ఈ సందర్భంగా దర్శకుడు, నటుడు వంగా లక్ష్మారెడ్డి ప్రదర్శనల ఔన్నత్యాన్ని ప్రశంసించారు. నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు టి.సతీష్ శాస్త్రి, నటి దర్శకురాలు ప్రజ్ఞను శాలువాతో, పట్టు వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. బాలికలకు సతీష్‌శాస్త్రి కుటుంబ సభ్యులు బహుమతులు అందజేశారు. గ్రామ మహిళా సంఘం వారు ప్రత్యేకంగా సత్కరించారు.

అంధులకు జాతీయ పురస్కారాలు ప్రదానం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తమ కృషి పట్టుదలతో ఉన్నత స్థాయిని అధిరోహించిన పుట్టుకతో అంధులైన ఇరువురికి శ్రీ పబ్బరాజు వెంకటేశ్వరరావు, రాజ్యలక్ష్మీ స్మారక మానవసేవ జాతీయ పురస్కారం-2024ను జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో గురువారం అందజేశారు. హైదరాబాద్‌లోని ఇంగ్లీష్ అండ్ ఫారిన్ ల్యాంగ్వేజెస్ యూనివర్సిటీలో ఇంగ్లీష్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న విజ్జేశ్వరపు రాజశేఖర్‌కు..శ్రీ లాల్ బహుదూర్ శాస్త్రి నేషనల్ సంస్కృత యూనివర్సిటీలో సంస్కృత వ్యాకరణంలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్న జార్ఖండ్‌కు చెందిన దయాల్ సింగ్ పన్వార్‌లు గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లో గల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలోని బాలాజీ మండపంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఒక్కొక్కరికి లక్ష రూపాయలు నగదుతో పాటు శాలువా కప్పి పూలమాలలతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. అనంతరం వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ గుంటూరు కలెక్టరేట్‌లో తహసీల్దారుగా పని చేసిన పబ్బరాజు వెంకటేశ్వరరావు 1993లో ఉద్యోగ విరమణ అనంతరం అంధులకు విద్యనందించాలన్న లక్ష్యంతో శ్రీ షిరిడి సాయి దీనజన సేవా సమితిని స్థాపించి వందలాది అంధులకు విద్యను అందించిన మహనీయులు అని కొనియాడారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ దివంగత పబ్బరాజు వెంకటేశ్వరరావు పదవీ విరమణ అనంతరం 25 సంవత్సరాల పాటు అంధ విద్యార్థుల అభివృద్ధే లక్ష్యంగా పని చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ ఆనంగి పూర్ణ చంద్రరావు, ఏఎన్‌యూ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రంగయ్య, పబ్బరాజు వెంకట రమణమూర్తి, హిందూ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ దీక్షిత్, పీఎస్ మూర్తి, కొండా శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి

డాక్టర్ బీఆర్ఆర్ కిషోర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులం దరికి ప్రమోషన్లు కల్పించాలని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బీఆర్ఆర్ కిషోర్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామ, వార్డు సచివాలయాలలోని 19 శాఖలలో 1.30 లక్షలకు పైగా ఉద్యోగులు పని చేస్తున్నారని వారిలో గ్రామ సచివాలయ ఉద్యోగులు 9 శాఖల వారు, వార్డు సచివాలయాలలో 10 శాఖలు ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరిలో కొన్ని శాఖల వారికి మాత్రమే ప్రమోషన్ చానల్స్ ఉన్నాయని మరికొన్ని శాఖల్లో పనిచేస్తున్న వారికి ఎటువంటి ప్రమోషన్ ఛానల్ కల్పించలేదన్నారు. ముఖ్యంగా వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు, వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీలకు ఎటువంటి ప్రమోషన్ ఛానల్ ఇప్పటి వరకు కల్పించబడలేదన్నారు. కేటగిరీ-వన్‌లో పంచాయతీ సెక్రెటరీ, అడ్మిన్ సెక్రెటరీ, మహిళా పోలీస్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు పరీక్షలు రాశారని, ఈ కేటగిరీ వన్‌లో ఉన్న మిగిలిన మూడు శాఖల వారికి ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లలో చాలామంది ఎంఏ, ఎంఎస్సీ, ఎంకామ్, ఎంబీఏ ఎంసీఏ, బీటెక్, ఎంటెక్, పీహెచ్‌డీలు లాంటి ఉన్నత విద్యావంతులు ఉన్నారని వారి సేవలను ప్రభుత్వంలోని ఇతర శాఖలలో వినియోగించుకుంటే బాగుటుందని అన్నారు. సీసీఏ నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక ప్రమోషన్ కల్పించాలని కోరారు. అదేవిధంగా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు మూడు నోషనల్ ఇంక్రిమెంట్లు కూడా ఇవ్వాలని, ఐదు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్నవారికి ఒక స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్ కూడా మంజూరు చేయాలని, ఐఆర్ లేదా 12వ పీఆర్సీను ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

'మెప్మా'లో డిజిటల్ మార్కెటింగ్: భరత్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్వయం సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో డిజిటల్ మార్కెటింగ్ చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను రాష్ట్ర వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ మార్కెట్ ద్వారా అమ్మడానికి డిజిటల్ మార్కెటింగ్‌లో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టామని అన్నారు. హ్యాండి క్రాఫ్ట్, టెక్స్‌టైల్, జ్యూలరీ, ఫుడ్ ఉత్పత్తులను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ-కామర్స్(ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్) వేదిక ద్వారా పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను విక్రయిస్తుందని వివరించారు. తద్వారా సూక్ష్మ, చిన్నతరహా ఉత్పత్తిదారులు సైతం డిజిటల్ విప్లవంలో భాగస్వామ్యులు అవుతారని, తద్వారా వారి ఆదాయ మార్గాలు పెంపొందుతాయని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో నివసించే పేద మహిళల జీవన ప్రమాణ స్థాయిని పెంచేందుకు మెప్మా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు గాను ఓఎన్‌డీసీ డిజిటల్ ప్లాట్‌ఫారం ద్వారా మెప్మా గడిచిన నెల రోజులలో 1300 పైచీలుకు స్వయం సహాయం సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో అమ్మటానికి సిద్ధం చేయగా 445 ఉత్పత్తులు అమ్మకాలు జరిగాయని అన్నారు. అంతేకాకుండా ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్ పరిధిలో నెలకు రెండు రోజుల పాటు 'మెప్మా బజారు'లను ఏర్పాటు చేసి స్వయం సహాయక బృందాలు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శన, అమ్మకం చేపడుతున్నామని వెల్లడించారు. సైబర్ నేరల బారిన పడకుండా డిజిటల్ లావాదేవీలు నిర్వహించేలా అవగాహన కల్పించడంతో పాటు డిజిటల్ కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు.

కార్మికులకు సరకులు అందజేత



విశాలాంధ్ర-తాడేపల్లి : దసరా పండుగ సందర్భంగా మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో టీడీపీ వడ్డేశ్వరం గ్రామ పార్టీ సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన్ రావు సహకారంతో వడ్డేశ్వరం పంచాయతీకి చెందిన 20 మంది మున్సిపల్ కార్మికులకు 12 రకాల నిత్యావసర సరుకులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డేశ్వరం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈపూరిబాబు, వడ్డేశ్వరం అబ్రహం, షేక్ నాగూర్ వలి, జొరుగ దాసు, షేక్ ఇమానిస, షేక్ జానీ, కంచర్ల కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ బి, షేక్ అబ్దుల్, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఛాంపియన్ షిప్ పోటీలు

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రా ధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెన్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్ షిప్ పోటీలకు శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా కర్నూలు-సత్యసాయి జిల్లాల మధ్య జరుగుతున్న ఫైనల్ మ్యాచ్‌ను ఆయన వీక్షించారు. విజేతలకు మెడల్స్, బహుమతులు అందజేశారు. మారియో ఆర్గనైజ్ చైర్మన్ నీలాద్రి, మారియో ఏపీఎఫ్ఏ కమిటీ సంఖ్యలు చక్ర వర్తి, క్రాంతి కుమార్, రాజేష్, సుధాకర్, సత్యారావు సుబ్రమణ్యం, మరియో జి మారియో సీనియర్ ఫుట్ బాల్ కోచ్ సిరాజ్, రవికుమార్, యాహ్ పాల్గొన్నారు.

9వ రోజుకు శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-తాడేపల్లి : ఉండవల్లి సెంటర్‌లోని అయోధ్య ప్రాంగణంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం 9వ రోజుకు చేరుకున్నాయి. శ్రీ మహిషాసురమర్దని దేవి అలంకారంతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో అయోధ్య ప్రాంగణం కమిటీ సభ్యులు లింగంశెట్టి కిషోర్ కుమార్, జంగాల వెంకటేష్, ఉండి శ్రీనివాస శాస్త్రి, పెండ్యాల వెంకట్రావు, దండ ప్రదీప్ రెడ్డి, విష్ణు మొలకల రవి, సిగిరిశెట్టి శ్రీనివాసరావు, గోపాలం కొండలరావు, మల్లిశెట్టి పండు, సిగిరిశెట్టి రాజా రమేష్, కోటా పవన్, సింగంశెట్టి రామస్వామి, మల్లిశెట్టి పిచ్చయ్య, సిగిరిశెట్టి లీలాకృష్ణ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన వీణా అవార్డు నాటకోత్సవాలు

విశాలాంధ్ర-తెనాలి : కళల కాణాచి,తెనాలి, వేద గంగోత్రి ఫౌండేషన్, విజయవాడ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీణా అవార్డు నాటకోత్సవాలు శుక్రవారం కొనసాగాయి. స్టార్ బ్రదర్స్ వరంగల్లు వారి చాంద్ సూరజ్ సమకాలీన సాంఘిక పద్యనాటకం దేవ రాజు రవీంద్ర దర్శకత్వంలో కనువిందుగ ప్రజాచైతన్య హితంగా ప్రదర్శించారు. అభినయ ఆర్ట్స్, గుంటూరు వారిచే "ఇది అతని సంతకం" నాటిక యన్.రవీంద్రరెడ్డి దర్శకత్వంలో ప్రదర్శించారు. లలిత కళా సమితి శ్రీకాకుళం వారి "మతమా మానవత్వమా" నాటిక యల్.రామలింగ స్వామి దర్శకత్వంలో ప్రదర్శించారు. యువ భేరి థియేటర్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారిచే వడ్డాది సత్యన్నారాయణ దర్శకత్వంలో "నా శత్రువు" నాటిక రసవత్తరంగా ప్రదర్శించారు. సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు సాయిమాధవ్ బుఙ్జా, గోపరాజు విజయ్, చెరుకుమల్లి సింగారావు, దేవరపల్లి భవానిలు పర్యవేక్షించారు.

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

ఎస్.ఓ.పి నెం: 02/2024

బిట్వీన్ :

1)జానపాటి హైమావతి,2) జానపాటి ఉమా మహేశ్వర రావు,3)సి.శ్రీలక్ష్మి, 4)జానపాటి సరస్వతి, 5) జానపాటి మురళీకృష్ణ,6) జల్లెల మోడీ పార్వతి. ......పిటీషనర్స్

మరియు

లేరు ..... రెస్పాండెంట్స్

పైన తెలిపిన కేసులో 1వ వారి భర్త మరియు 2 నుండి 6 వారలకు తండ్రి అయిన జానపాటి జానకి రామారావు, తండ్రి. నరసింహారావు, గురజాల గ్రామము, పల్నాడు జిల్లా వాస్తవ్యులు ది.05-04-1995వ తేదీన మరణించియుండగా, పిటిషన్ షెడ్యూల్ దాఖలా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రీ మేనేజ్మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, చెన్నై షేర్స్ నగదును వారసులుగా వసూలు చేసుకొనుటకు పై నెంబర్ ను సక్సేషన్ సర్టిఫికెట్‌ను ఇప్పించవలసిందిగా కోరుచూ, పిటిషన్ దాఖలు చేసుకొనగా ఎవ్వరికైనా అభ్యంతరములు ఉన్నయెడల తెలుపుకొనుటకు సదరు పిటిషన్‌ను **ది.22-10-2024**వ తేదీకి వాయిదావేసి యున్నారు. సదరు తేదీన ఎవ్వరైనా స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని పై తెలిపిన తేదీన ఉ॥గం॥**10:30**ని॥లకు కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు.

వాయిదా తేదీ: 22-10-2024.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

చల్లా రామిరెడ్డి, ఎన్. శ్యామలాదేవి.

పిటీషనర్స్ తరపు న్యాయవాదులు,సెల్:9441409796.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఏ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర.

సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత నోటీసులో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనల 9తో చదివే సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద వివరించిన షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది.

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరవరాదని,ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా ఈ కింద పేర్కొన్న మొత్తం బకాయి మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచ్ చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. సం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎకౌంట్ నం.	డిమాండ్ నోటీసు తేదీ మొత్తం బకాయి	ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనత రకం & తేదీ
1	వాసుదేవరెడ్డి గోపు, రామిరెడ్డి గోపు, గోపు రమణమ్మ, సరళ గోపు HL000000012652 & LP0000000065301	19-మే-24 13-జూన్-24 నాటికి రూ.1586516 & 16-మే-24 నాటికి రూ.417986	ఆంధ్రప్రదేశ్, గుంటూరు-522617, రొంపిచర్ల, రొంపిచర్ల మండలం,వీరవట్నం రోడ్డు, వీరవట్నం గ్రామ పంచాయతీ, రామాలయం దగ్గర, వీరవట్నం, తురుమెళ్ల కుగ్రామం (శివారు) నందు గల డి.నం.421.	భౌతిక స్వాధీనత స్వాధీనత తేదీ: 07-10-2024

తేదీ: 12.10.2024

ప్రదేశము: గుంటూరు

అధీకృత అధికారి

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

మంత్రికి ఘన స్వాగతం

విశాలాంధ్ర-వినుకొండ: అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసా ద్‌రెడ్డికి ఘనస్వాగతం లభించింది. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు వినుకొండ కొత్తపేట లోని నివాసం వద్ద ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా వినుకొండ వచ్చిన ఆయనకు అభినందలు తెలిపారు. పార్టీ నాయకులను మంత్రికి పరిచయం చేశారు.

త్యాగాలకు వెనుకాడని నేత పవన్ కళ్యాణ్: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సమాజం పట్ల బాధ్యత, ప్రజల పట్ల ప్రేమ, దేశం పట్ల భక్తి ఉన్న పవన్ కళ్యాణ్ లాంటి నాయకులు అరుదుగా ఉంటారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. తన సామాజిక, రాజకీయ ప్రయాణం అంతా పోరాటాలు, త్యాగాలు, గుప్తదానాలతో నిండి ఉంటుందని అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆధ్వర్యంలో 'ప్రజలతో పవనుడు' పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గల్లా మాధవి మాట్లాడుతూ విజయాలకు పొంగిపోకుండా అపజయాలకు కుంగిపోకుండా స్థిత ప్రజ్ఞతకు నిలువెత్తురూపంగా పవన్ కళ్యాణ్ నిలిచారన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తక్షణమే స్పందించే పవన్ కళ్యాణ్ తన సంపాదనలో అధిక భాగం దానాలకే ఖర్చు చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్, జనసేన నగర నాయకులు బొడ్డుపల్లి రాధాకృష్ణ, కదిరి సంజీవ్, యరసాని సత్యం, అలా కాసులు, వడ్డే సుబ్బారావు, శ్రీను, టీడీపీ నాయకులు కూరంగి శ్రీను, చింతకాయల సాయి, బాబు తదితరులు పాల్గొన్నారు.

అద్భుతంగా అమ్మవారి చిత్రం

విశాలాంధ్ర-వినుకొండ: విజయ దశమి సందర్భంగా పట్టణానికి చెందిన బొట్టు చర్ల ప్రసాదు అక్షర అమ్మవారి చిత్రాన్ని అద్భుతంగా చిత్రీకరించారు. అమ్మవారి నుదుటిపై బొట్టులో ఓం అనే అక్షరంతో ముక్కు మీద దుర్గాదేవి అక్షరాలు పెదవిపై దసరా అని, తల పైన విజయదశమి అని, కంఠం పైన శుభాకాంక్షలు తెలుపుతూ చిత్రీకరించిన ఈ చిత్రం పట్టణ ప్రజలు మెచ్చుకుంటున్నారని ప్రసాద్ తెలిపారు. వీరు కులాలకు మతాలకు అతీతంగా ప్రతి పండగకు ఒక చిత్రాన్ని చిత్రీకరించటం వీరి ప్రత్యేకత అని, వ్యాపారవేత్తలు, సాటి కళాకారులు, ప్రముఖులు న్యాయవాదులు మెచ్చుకున్నారు.

ఆలయంలో భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకుని విజయపురిసౌత్‌లోని మెయిన్ బజార్, సి టైపులోని కనకదుర్గ ఆలయంలో శుక్రవారం భక్తులకు అమ్మవారు మహిషాశుర మర్ధినీ దేవిగా దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.

పత్తి రైతులను సత్వరమే ఆదుకోవాలి: శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-మాచర్ల : పత్తి రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ మాచర్ల ఏరియా సెక్రటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక కొమెర వీరాస్వామి భవన్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నామంటూ గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాల ప్రకటనలు వాస్తవ రూపాన్ని దాల్చడం లేదన్నారు. క్వింటా పత్తికి రూ.7500లు మద్దతు ధరగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు ఆంధ్ర, తెలంగాణ ప్రభు త్వాలు ఎందుకు పాటించడం లేదో సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే మద్యం దుకాణాల టెండర్ల విషయంలో నిర్దిష్ట సమ యానికి పూర్తిచేయాలని ఉరుకులు పరుగులు పెట్టే పాలకులు, రైతుకు మద్దతు ధర ప్రకటించి అమలు చేసే విషయంలో నిర్లక్ష్యం చేయడం దుర్మార్గ మన్నారు. దసరా, దీపావళి నాటికే పంటలో మూడు వంతుల పత్తి రైతుల ఇంటికి చేరుతుందని, ప్రభు త్వాలు సీసీఐ ద్వారా కొనుగోలు చేయకపోవ డంతో క్వింటా రూ.5 వేలకే దళారు లకు అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. క్వింటా పత్తికి సుమారు రూ.1500 కూలి రేటు అవు తుందని, తక్కువ ధరకు అమ్మితే ఇక ఎరువులు, పురుగు మందులు పెట్టుబ డుల సంగతి ఏంటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా పాలకులు సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేసి రెండు తెలుగు రాష్ట్రాల రైతాంగాన్ని ఆదుకోవాలని, పరిస్థితి ఇలాగే కొనసాగితే సీపీఐ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఉద్యమాన్ని తీవ్రతరం చేసేందుకు వెనుకాడేది లేదని హెచ్చరించారు.

పోలీసులు ప్రజల్లో నమ్మకం పెంచాలి: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: పోలీసులు ఉన్నది ప్రజల రక్షణ కోసమే అన్న నమ్మకాన్ని పెంచాలని, ఫ్రెండ్లీ, సమర్థ పోలీసింగ్‌కు వినుకొండను నమూనాగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. గంజాయి రవాణా, విక్రయం, వినియోగంపై సీరియస్‌గా దృష్టి సారించాలని, పాతనేరస్థులపై గట్టి నిఘా ఉంచాలని పోలీసు అధికారులకు సూచించారు. దసరా ఉత్సవాల నేపథ్యంలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. వినుకొండ నియోజకవర్గంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ పటిష్టం చేసి నేరాలు తగ్గించడంతో పాటు తీవ్రనేరాల విషయంలో ఆ ఆలోచన రావాలి అంటేనే భయపడేలా కఠిన చర్యలు ఉండాలని జీవి అన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య, సీసీ కెమెరాల ఏర్పాటు, శాంతిభద్రతల పరిరక్షణపై పట్టణ, గ్రామీణ సీఐలు శోభన్‌బాబు, ప్రభాకర్‌తో శుక్రవారం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సమీక్షించారు. ఈ సందర్భంగా శాంతిభద్రతలకు సంబంధించి అన్ని విషయాలు చర్చించిన ఆయన దొంగతనాలు, దోపిడీలు నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మహిళల రక్షణ విషయంలో ఏమాత్రం రాజీపడకుండా చర్యలు ఉండాలని స్పష్టం చేశారు. ఆ విషయంలో రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే సీసీ కెమెరాల నిఘా ప్రయోజనకరంగా ఉంటుందన్నారు ఎమ్మెల్యే జీవీ. ఇదే సమయంలో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ ఆధునికీకరణపై కూడా అధికారులతో చర్చించారు. ప్రజల సౌకర్యం, భద్రతకు ప్రాధాన్యం ఇస్తునే తోపుడు బండ్లు, చిరు వ్యాపారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసుల గౌరవం పెరిగేలా, ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా సమర్థంగా పనిచేయాలని సూచించారు.

బాధితునికి తోపుడు బండి అందజేత

విశాలాంధ్ర, తెనాలి : గత 32 సంవత్సరాల నుండి తెనాలి మార్కెట్ ఏరియాలో ముఠాపని చేసుకుంటూ జీవిస్తూ ఇటీవల ఆనారోగ్యానికి గురై హార్ట్ ఆపరేషన్ చేయించుకుని ఇబ్బందిపడుతున్న తెనాలి పట్టణానికి చెందిన 70 సంవత్సరాలు వయసు కలిగిన తెనాలి ఇస్సాక్‌కు గురువారం తెనాలికి చెందిన యంగ్ జనరేషన్ టీమ్ ఆధ్వర్యంలో తోపుడుబండి సహాయం చేశారు. 5 సంవత్సరాల నుండి కుటుంబం గడవడానికి ఇబ్బంది పడుతున్న ఇస్సాక్ బ్రతుకుతెరువు కోసం యంగ్ జనరేషన్ టీమ్‌ను సంప్రదించగా కూరగాయల వ్యాపారం పెట్టించేందుకు ఈ తోపుడు బండిని సహాయం చేసినట్లు తెలిపారు. టీమ్ అధ్యక్షుడు షేక్ సాదిక్ మాట్లాడుతూ ఎవరికైనా ఇబ్బందులు కలిగి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా మా టీమ్ తోడుండి సహాయం చేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో న్యాయవాది హరిదాసు గౌరిశంకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాన్ని సందర్శించిన ఎంపీ, ఎమ్మెల్యే

విశాలాంధ్ర-దాచేపల్లి : స్థానిక శ్రీ వీర్ల అంకమ్మ తల్లి ఆలయంలో దేవీ నవరాత్రులు కనుల పండువగా జరుగుతున్నాయి. వాటిని తిలకించడానికి నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే జంగా కృష్ణమూర్తి గురువారం రాత్రి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ నిర్వాహకులు, పూజారులు, కూటమి శ్రేణులు కలిసి ముగ్గురు నేతలను పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఆలయ అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందిస్తామని భరోసా ఇచ్చారు. స్థానిక నాయకులతో మాట్లాడారు.

రతన్ టాటాకు ఎమ్మెల్యే నివాళి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : విలువలు, మానవత్వంతో కూడిన వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన మహా దార్శనికుడు రతన్ టాటా అని సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో రతన్ టాటా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధి, ప్రజా శ్రేయస్సు, ఉద్యోగుల సంక్షేమమే పరమావధిగా టాటా గ్రూప్ సంస్థలను దశాబ్దాలుగా అదే నిబద్ధతతో నిర్వహించిన పద్మవిభూషణ్ రతన్ టాటా సేవలు చిరస్మరణీయమన్నారు. టాటా గ్రూప్ ఉత్పాదనలు వాడని భారతీయులు ఉండరన్నారు. నిజాయితీని, నిస్వార్ధపరత్వాన్ని టాటా బ్రాండ్‌గా చేసిన రతన్ టాటాకి మరణం లేదన్నారు. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారన్నారు. నమ్మకమైన టాటా ఉత్పత్తుల రూపంలో ప్రతి ఇంట్లోనూ మనందరినీ ప్రతిరోజూ చిరునవ్వుతో పలకరిస్తూనే ఉంటారని రతన్ టాటా నిరుపమానమైన సేవలను స్మరిస్తూ, అశ్రు నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులు ఉంటే అన్నీ ఉన్నట్లే: ఫాతిమా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉంటే అన్ని ఉన్నట్లేనని తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త షేక్. నూరి ఫాతిమా తెలిపారు. నవరాత్రులు పురస్కరించుకొని తూర్పు నియోజకవర్గ పరిధిలోని పరమాయకుంట కాళికామాత దేవస్థానం, పొన్నూరు రోడ్డు కనకదుర్గమ్మ దేవస్థానం, సంగడిగుంట రెడ్ల బజార్ పోలేరమ్మ దేవస్థానం, శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో నూరి ఫాతిమా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజలకు అంతా మంచే జరగాలని అమ్మవారిని కోరినట్లు ఆమె తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో నవరాత్రుల వలె నవరత్నాల పాలన కొనసాగించామన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సభ్యులు నిదామనురు సురేష్, డీపీ, రత్నప్రసాద్, మొగిలి సతీష్, వీరారెడ్డి, వాకా శ్రీనివాసరెడ్డి, మద్దిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, సింగరెడ్డి తిరుపతి రెడ్డి, పల్లా శ్రీనివాస్, కేసరి సుబ్బులు, స్వాతి, శైలజ, వసుంధర, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సహాయం

విశాలాంధ్ర- శావల్యాపురం : పాలడుగు వెంకయ్య కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉం టానని టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు బోడె పూడి ప్రసాద్ భరోసా ఇచ్చారు. మండలంలోని కనమర్లపూడి గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో పాలడుగు వెంకయ్య మృతి చెందారు. శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకయ్య కుటుంబానికి ఆయన రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. టీడీపీ నేతలు గోరంట్ల హనుమంతరావు, బోడెపూడి వెంకటేశ్వర్లు, పాలడుగు ఏడుకొండలు, బోడెపూడి సుబ్బారావు, పాలడుగు రమణయ్య, వీర్లు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గురజాల

OS No: 183/2022

Between

గోపవరపు చెన్నకేశవరావు ... వాది

Vs.

కొత్తమాసు వేంకట సుబ్బారావు ... ప్రతి వాది

టూ :-

కొత్తమాసు వేంకట సుబ్బారావు S/o వేంకట రమణరావు హిందు, వయస్సు 43 సం॥ R/o D. No : 1-80 ఎలిమెంటరీ స్కూలు ప్రక్కన, దుర్గి (గ్రామం & మండలం), పల్నాడు (జిల్లా), ప్రజెంట్ R/o రైల్వేస్టేషన్ రోడ్డు, వాసవిటవర్స్, 3rd ఫ్లోర్, ప్లాట్ నెం. 301,మాచర్ల (టౌన్ & మండలం), పల్నాడు (జిల్లా).

పై నెంబరు దావాను వాది దాఖలు చేసియున్నాడు. సదరు దావా మరియు IA No: 318/22 కి సంబంధించిన నోటీసులు, శ్రీముఖులు ఎన్నిసార్లు పంపినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొని ఉండలేదు. కావున పైన తెలిపిన దావాలో మీకు గల అక్షేపణలు తెలుపుకొనుటకు శ్రీ కోర్టువారు ది.18-10-2024 వ తేదీన వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం 10-30 నిమిషాలకు మీరు గాని మరియు వకీలు ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)

వాయిదా ది. 18-10-2024

కోటా శ్రీనివాసరావు
వాది తరపు న్యాయవాది
గురజాల, పల్నాడు జిల్లా,
సెల్ నెం. 9866469668

తమ్ము సుబ్రహ్మణ్యంను పరామర్శించిన మండలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో ఇటీవల ప్రమాదానికి గురై ఇంటి వద్ద కోలుకుంటున్న తమ్ము సుబ్రహ్మణ్యంను యువనేత గ్రామీణ వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఆయన వెంట జనసేన పార్టీ అవనిగడ్డ మండల ప్రధానకార్యదర్శి మండలి శివప్రసాద్, నాయకులు చెన్ను గాంధీ, భోగాది నాగమల్లేశ్వరరావు, నాగిడి నాగమల్లేశ్వరరావు, గుంటూరు వినయ్, నాగిడి రాంబాబు, నాగిడి శ్రీమన్నారా యణ, తమ్ము నాగరాజు, తమ్ము సురేష్, మండలి రామకోటేశ్వర రావు, కోటేశ్వర రావు, నాగిడి శివకాంత్, శివాజీ పాల్గొన్నారు. పులిగడ్డ పల్లెపాలెంలో శ్రీదేవి శరన్నవరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారిని మండలి వెంకట్రామ్ దర్శించుకున్నారు. ఉత్సవమూర్తికి ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. కమిటీ పెద్దలు ఆయనను సత్కరించారు.

14న పల్లె పండుగ

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలంలో ఈనెల 14న పల్లెపండుగ కార్యక్రమం చేపట్టినట్లు ఎంపీడీఓ సీహెచ్ చిన్న రాట్నాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధి పనులకు స్థానిక శాసన సభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు.

బీజేపీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు

విశాలాంధ్ర - గుడివాడ : జిల్లాలో బీజేపీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు గుడివాడలో మహిళలు అధిక సంఖ్యాలు పార్టీలోకి రావడం శుభశుచకమాని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు అన్నారు. శుక్రవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్ అధ్వర్యంలో సేవాలో తనకు తానే సాటి అనే విధంగా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించిన బోనం గోపిక నేతృత్వంలో 50మంది 19వ వార్డుకు చెందిన మహిళాలకు బీజేపీ అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు పార్టీ కండువాలు కప్పి అహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గుడివాడలో బీజేపీ త్వరలో జరగ బోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎక్కువ వార్డులో పోటి చేస్తుందన్నారు. ప్రతేకంగా నేటి నుండి పార్టీ బలోపేతానికి అనేక కార్యక్రమాలు నిర్వహించి యువత, మహిళకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కన్వీనర్ సురే గాంధీ, నాయకులు సురేంద్ర బాబు, దొండపాటి శివాజీ, మకాని జనార్థన్, గుమ్మడి ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ అభివృద్ధికి నిధులు

ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాము

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ అభివృద్ధికి అతి త్వరలో నిధులు వస్తున్నాయని వాటి ద్వారా పట్టణ అభివృద్ధికి కావలసిన అంచనాలు రూపొందించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శుక్రవారం స్థానిక ఏలూరు రోడ్డులోని టీడీపీ ప్రజావేదిక కార్యాలయంలో పురపాలక సంఘ అధికారులతో ఎమ్మెల్యే రాము సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అవి పెద్ద సమస్యలుగా మారి ప్రజలను కష్టపెడుతున్నాయన్నారు. జలజీవన్ అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. టీడ్కో కాలనీలో సమస్యల పరిష్కారానికి 221 బ్లాక్‌ల నివాసితులతో అసోసియేషన్ ఫామ్ చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారలు పాల్గొన్నారు.

జయప్రకాష్ నారాయణను ఆదర్శంగా తీసుకోవాలి

ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జయప్రకాష్ నారాయణ జయంతిని పురస్కరించుకొని వెంకటేశ్వర కాంప్లెక్స్ నందు శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతాపార్టీ నాయకుడు ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ జయప్రకాష్ నారాయణ స్వతంత్ర సమరయోధుడు మాత్రమే కాక గొప్ప సామాజిక సేవా కార్యకర్త అన్నారు. ప్రతి వ్యక్తి ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. మధ్యప్రదేశ్ లోని చంబల్ లోయలో కరుడుగట్టిన బందిపోటు దొంగలలో పరివర్తన తీసుకువచ్చి జనజీవన స్రవంతిలో కలిపారని, అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ నియంతృత్వ పాలనను వ్యతిరేకించి అత్యవసర సమ యంలో జైలు జీవితం గడుపుతూ జాతీయ వాదులందర్నీ ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి జనతాపార్టీ స్థాపించి కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించిన ధీశాలి అని కొనియాడారు. జయప్రకాష్ నారాయణ దేశభక్తి, సేవాతత్పరత, త్యాగశీలత నేటి సమాజానికి ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, పివి. ఫణికుమార్, కొండా ప్రసాద్, ఎల్ఐసి శర్మ, జయప్రసాద్, విన్నకోట సుబ్బారావు, జి.ఎస్ఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - ఘంటసాల : గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ కాలనీల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని వైఎస్సార్సీపీ సేవాదళ్ మండల అధ్యక్షులు దిరిశం పిచ్చేశ్వరరావు అన్నారు. ఘంటసాల పెద్దగూడెం శ్రీరామాలయం ప్రాంగణంలో అవనిగడ్డకు చెందిన ఫోకస్ కంటి హాస్పిటల్ ఎండీ కె. కిషోర్ బాబు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. నేత్ర వైద్య నిపుణులు గుర్రం నాగరాజు 120 మందికి కంటి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచిత మందులను అందించగా 20 మందికి కళ్లజోళ్లు, 15 మందికి కంటి ఆపరేషన్‌కు ఎంపిక చేశారు. ఈ శిబిరంలో ఎం.భూమిక ఆటోమేటిక్ రిప్రాక్టర్ ద్వారా కళ్లను పరీక్షిం చగా పి.మౌనిక, సీహెచ్. ప్రవీణ సేవలను అందించారు. కె. విజయ్ కుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ వైద్య శిబిరంలో దిరిశం పిచ్చేశ్వర రావుతో పాటు కొడాలి గంగాధర రావు, మట్టా సోమేశ్వరరావు, కొడాలి పోతురాజు, దిరిశం మహాలక్ష్ముడు, దొండపాటి యాకోబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సాయి నిత్య చిన్మయికి ప్రతిభ అవార్డు

విశాలాంధ్ర-గన్నవరం : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బాలికల ప్రతిభ అవార్డును గన్నవరం జిల్లా పరిషత్ బాలి కల ఉన్నత పాఠశాలకు చెందిన మానికొండ సాయి నిత్య చిన్మయి దక్కించుకుంది శుక్రవారం అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా చదువుల్లోనూ ఆటల్లోనూ ముందంజలో ఉన్న చిన్మ యికి జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ సరోజిని ప్రతిభ అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం సీడీపీఓ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కోట ముత్యాలమ్మకు రూ.57,500 విరాళం

విశాలాంధ్ర - ఘంటసాల: కోర్కెలు తీర్చే కల్పవల్లి, ఘంటసాల, దేవరకోట గ్రామాల ఇలవేల్పు శ్రీ కోట ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న భక్తుడు రూ.57,500ల విరాళం అందించారు. ఘంటసాల-దేవరకోట గ్రామ శివార్లలోని శ్రీకోట ముత్యాలమ్మ తల్లి దేవస్థానం అభివృద్ధికి ఘంటసాలపాలెం గ్రామానికి చెందిన వేమూరి దుర్గా శివప్రసాద్ (శివయ్య) కుమారుడు నాగ భరత్ రూ.57,500 విరాళాన్ని ఆలయ ట్రస్టీ వేమూరి ప్రవీణ్కు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆలయాభివృద్ధికి సహకరించిన దాత నాగ భరత్కు ట్రస్టీ ప్రవీణ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా నాగ భరత్ కుటుంబ సభ్యులు అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

తపాలా శాఖ ఆధ్వర్యంలో జీవిత భీమాపై ప్రత్యేక డ్రైవ్

విశాలాంధ్ర- కూచిపూడి : తపాలా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీవిత బీమా పథకాలపై శుక్రవారం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కూచిపూడి సబ్ పోస్ట్ ఆఫీస్ పోస్ట్‌మాస్టర్ అనిల్ పర్యవేక్షణలో పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామీణ తపాలా జీవిత బీమా, తపాలా జీవిత బీమా, రూ.699లకే రూ.10 లక్షల ప్రమాద బీమా లాంటి పథకాలపై అవగాహన కల్పించి బీమా సౌకర్యంపై వివరించారు. పలువురు బీమా పథకానికి దరఖాస్తులు దాఖలు చేసుకున్నారు.

అన్నదానంకు రూ.10,116ల విరాళం

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు లో వెంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో జరుగు అన్నదాన్నం కు గుంటూరు జిల్లా ఫిరంగిపురం గ్రామ వాస్తవ్యులు గ్రంధి కృష్ణ, లావణ్య, దంపతులు అమ్మవారి దేవస్థానం నిత్యఅన్నదాన ప్రసాదములకు రూ.10,116లు ఆలయ అధికారులకు శుక్రవారం అందజేశారు. ఆలయ అర్చకులు వేద పండితు లచే వేద ఆశీర్వచనం శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గొంతెమ్మ పండుగ వేడుకలు

విశాలాంధ్ర-విస్సన్నపేటటౌన్: మండలంలోని తాత కుంట్ల పంచాయతీ శివారు మిట్టగూడెం గ్రామంలో గ్రామస్తుల కులదైవం గొంతెమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామదేవత దేవాలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టి, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 13న విజేతలకు బహుమతులు అందించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

మద్యం దుకాణాలకు 669 దరఖాస్తులు

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణాలకు దరఖాస్తులు కోరగా ఉయ్యూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఐదు మండలాలకి 669 దరఖాస్తులు వచ్చాయని ఉయ్యూరు ఎక్సైజ్ సీఐ శేషగిరిరావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉయ్యూరు 9 షాపులకు 150, కంకిపాడు 7 షాపులకు 157, తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో 3 షాపులకు 157, పెనమలూరు 5షాపులకు 77, పమిడి ముక్కల 3 షాపులకు 73, తోట్లవల్లూరు 3 షాపులకు 55, దరఖాస్తులు వచ్చాయని, సదరు దరఖాస్తులు 14న జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా డ్రా తీసి మద్యం షాపులు కేటాయించుట జరుగుతుందని శేషగిరిరావు తెలిపారు.

రతన్ టాటాకు పలు కళా సంస్థలు నివాళులు

పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా స్ఫూర్తి ప్రదాత

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : మానవీయ విలువలు కలిగిన భారతదేశ పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా ఆదర్శ ప్రాయుడు, స్ఫూర్తి ప్రదాత అని పలువురు పేర్కొన్నారు. తెలుగు కళావాహిని, జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సంస్థ, శ్రీ కళా భారతి, పలు సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు కౌతా పూర్ణా నందం కళావేదికల కార్యాలయంలో రతన్‌టాటాకు అంజలి ఘటించి నివాళులర్పించారు. గోళ్ళ నారాయణరావు, శింగంశెట్టి చంద్రశేఖర్, చింతకాయల చిట్టిబాబు, బోడి ఆంజనేయ రాజు, డేవిడ్ రాజు, ప్రిన్స్ తదితరులు మాట్లాడుతూ సాధారణంగా కనిపించే అసాధారణమైన వ్యక్తి రతన్ టాటా అని అన్నారు. ఉప్పు నుంచి ఉక్కు వరకు, సూది నుంచి విమానాల వరకు 100 దేశాలలో కంపెనీలు కలిగిన దేశానికి సమస్య వస్తే తన లక్షల కోట్ల ఆస్తిని అడ్డుపెడ తానని చెప్పిన దేశభక్తి గల పారిశ్రామిక శిఖరం రతన్ టాటా అని అన్నారు. ఆయన లేకపోవడం భారతదేశానికి తీరని లోటని, ఆయన ఆశయాలు అందరికీ ఆదర్శం కావాలన్నారు.

ముగిసిన శరన్నవరాత్రి మహోత్సవాలు

విశాలాంధ్ర-కూచిపూడి : ఆశ్వీజశుద్ధ పాడ్యమి నుంచి (మూడో తారీకు) కొనసాగుతున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు శుక్రవారం తో ముగిశాయి. దీనిలో భాగంగానే కూచిపూడి శ్రీబాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలు నడుమ,

వేద మంత్రాలతో, సాంప్ర దాయ రీతిలో తొమ్మిది రోజులుగా జరుగుతున్న చండీయాగం పూర్ణా హుతితో ముగిసింది. అలాగే బాలకుమారి పూజలు నవదుర్గలకు ఆవాహన చేసి శాశ్వత ఉభయ దాతలు, ఉభయ దాతలు నిర్వహించే నిత్య పూజలు సైతం ముగిశాయి. 60 సంవత్సరాలు దాటిన సువాసినీకి ఉభయ దాతలు నిర్వహించే పూజ, శ్రీ లలితా పరమేశ్వరి సుహాసిని పూజలు పూర్తయ్యాయి. 9వ రోజు శ్రీబాలాత్రిపురసుందరి అమ్మవారు మహిషాసుర మర్దనిగా భక్తులకు దర్శనమిచ్చారు.

రైతుబజార్‌లో వంట నూనెలు విక్రయాలు

విశాలాంధ్ర-కూచిపూడి: కూచిపూడి రైతు బజార్ లో సరసమైన ధరలకు విక్రయించడానికి ఏర్పాటు చేసిన వంట నూనె ప్యాకెట్ల స్టాల్‌ను తహసీల్దార్ కే. మస్తాన్ ప్రారంభించారు. పామాయిల్‌ను కిలో బహిరంగ మార్కెట్లో రూ.122లు కాగా రైతు బజార్లో రూ.114, సన్ ఫ్లవర్ ఆయిల్ కిలో బహిరంగ మార్కెట్లో రూ. 132 లు కాగా రైతు బజార్‌లో రూ.124 లకు విక్రయం చనున్నట్లు ఆయన పేర్కొంటూ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కూచిపూడి పెదపూడికి రాణా మర్చంట్స్‌తో పాటు టీడీపీ, జనసేన నాయకులు, రైతు బజార్ సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే పోలీసుల అదుపులో లోకో పైలెట్ హత్య కేసులో నిందితుడు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైల్వే లోకో పైలెట్ (షంటర్) డి.ఏబేలును దారుణంగా హత్య చేసిన నిందితుడు రైల్వే పోలీసు అదుపులో ఉన్నట్లు సమాచారం. శుక్రవారం తెల్లవారుజామున ఏబేలును హత్య చేసి నిందుతుడు పారిపోయాడు. హత్య సమాచారం తెలుసుకున్న జరిగిన అనంతరం రైల్వే డీఎస్పీ రతన్ రాజు పర్యవేక్షణలో జీఆర్పీ సీఐ జెవి.రమణ నేతృత్వంలో ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలతో పాటు గుడివాడ, వైజాగ్, ఖమ్మం, గుంటూరు, తెనాలి వైపు ఈ టీములను పంపిజల్లెడ పట్టారు. నిందితుడి విచారణలో భాగంగా నిందితుడు బీహార్‌కు చెందిన వ్యక్తి అని విజయవాడకు రాకముందు చెన్నైలో పని చేసుకుంటూ ఇక్కడకు వచ్చినట్లు తెలి పారు. కేవలం డబ్బు కోసమే లోకో పైలెట్‌ను హత్య చేసి నట్లు తెలుస్తుంది. లోకో పైలెట్ హత్యకు ముందు నైజాం గేటు వద్ద ఒక ఆటో డ్రైవర్‌ని కూడా గాయపరిచినట్లు తెలిసింది అతని దగ్గర నుండి డబ్బులు డిమాండ్ చేశాడని ఇవ్వలేకపోవడంతో గాయపరిచినట్లు తెలుస్తుంది. నిందితుడు మానసిక రోగి ఏ మాత్రం కాదని పూర్తి ఆరోగ్యవంతుడిగా ఉన్నట్లు తెలుస్తుంది. విచారణ అనంతరం రైల్వే పోలీసులు శనివారం నిందితుడిని మీడియా ముందు ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: ఎ వింగ్, యూనిట్ నం.1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నం.71 ఎ, పోవై, పాస్పోలి, ముంబై-400087

స్థిర ఆస్తుల వేలం మరియు విక్రయం కొరకు బహిరంగ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)&9(1) తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద స్థిర ఆస్తుల యొక్క విక్రయం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.

శ్రీ జెట్టి ప్రతాప్‌రాజు తండ్రి జెట్టి సుబ్బారావు (రుణగ్రహీత), శ్రీమతి జెట్టి నాగమల్లేశ్వరి భర్త జెట్టి ప్రతాప్‌రాజు (సహ-రుణగ్రహీతలు) నుండి సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు రావలసిన బకాయి మొత్తం **రుణఖాతా నం.FEDVIJ0HL0489310** లో **03/10/2024** నాటికి **రూ. 29,71,745/- (ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై ఒక్కవేల ఏడువందల నలభైఐదు రూపాయలు మాత్రమే)** మరియు **04/10/2024** నుండి దానిపై వడ్డీ మరియు ఖర్చులతో తిరిగి రాబట్టుకునేందుకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనంలోకి తీసుకోబడిన సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు తాకట్టు పెట్టబడిన/చార్జి చేయబడిన ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తిని "ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగా", "ఏముంటే అది" మరియు "అక్కడ ఉన్నది ఏదైనా" ప్రాతిపదికపై తేదీ: 20/11/2024, ఉ. 10గం॥ల నుండి 10.30 గం॥ల వరకు విక్రయించబడునని ఇందుమూలంగా సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులకు నోటీసు ఇవ్వడమైనది.

స్థిర ఆస్తి వివరాలు:

గుంటూరు జిల్లా, మంగళగిరి ఎస్ఆర్ఓ-తాడేపల్లి మండలం, కొలనుకొండ గ్రామ పంచాయతీ ఏరియా కొలనుకొండ గ్రామం డి.నం. 110/3, 110/4, ఇందులో మొత్తం 2420.2 చదరపు గజాల ఆస్తి నుంచి అన్ని అనుభవ హక్కులతో 48.4 చదరపు గజాల అనిర్దిష్ట విస్తీర్ణపు ఆస్తి. **హద్దులు: తూర్పు:** శేషంశెట్టి కృష్ణారావు యొక్క ఆస్తి, **దక్షిణం:** డొంక రోడ్డు, **పడమర:** మండపాటి సాంబయ్య ఆస్తి, **ఉత్తరం:** యెనుమల ఈశ్వరరావు మరియు ఇతరుల ఆస్తి.

రిజర్వ్ ధర (రూ.లలో)	రూ. **29,71,800/-** (ఇరవై ఒక్క లక్షల డెబ్బై ఒక్క వేల ఎనిమిది వందల రూపాయలు మాత్రమే)
'ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్' పేరిట డిడి/పిఓ/ఆర్టీజీఎస్ ద్వారా ధరావత్తు సొమ్ము డిపాజిట్ (రూ.లలో)	రూ. **2,97,180/-** (రెండు లక్షల తొంభై ఏడువేల నూట ఎనభై రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం	**రూ.50,000/-** (యాభైవేల రూపాయలు మాత్రమే)

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ వెబ్‌సైట్ అనగా **www.fedfina.com** మరియు సర్వీస్ ప్రొవైడర్ ఎం/ఎస్. ఇన్వెన్షన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇన్వెన్షన్) యొక్క వెబ్ పోర్టల్ అనగా https://auctions.inventon.in నందు **https://www.fedfina.com/public-notice-for-auction-cum-sale** లింక్ ని కూడా సందర్శించగలరు. ఔత్సాహిక బిడ్డర్లు ఇ-వేలంపై ఏదైనా విచారణ, సమాచారం, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఇ-మెయిల్ ఐడి: care@inventon.net ద్వారా మా సేల్స్ & మార్కెటింగ్ ఇ-వేలం సర్వీస్ భాగస్వామి M/s. Inventon Solutions Pvt Limited యొక్క క్లయింట్ సర్వీస్ డెలివరీ (సిఎస్‌డి) విభాగాన్ని సంప్రదించవచ్చును లేదా ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ అధీకృత అధికారి శ్రీ యార్లగడ్డ హరి సందీప్- ఫోన్: 7032770025, ఇ-మెయిల్ ఐడీ: yarlagadda.harisandeep@fedfina.com సంప్రదించగలరు.

సర్ఫేశీ చట్టం, 2002 యొక్క రూల్ 8(6) & 9(1) కింద చట్టబద్ధమైన 30 రోజుల నోటీసు: - పైన పేర్కొన్న విధంగా తాజా వడ్డీ మరియు యాదృశ్చిక ఖర్చులతో పాటుగా బకాయిలను ఇ - వేలం తేదీకి ముందు, చెల్లించవలసిందిగా రుణగ్రహీత / సహ - రుణగ్రహీతలు / హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. విఫలమైన పక్షంలో షెడ్యూల్ చేయబడిన ఆస్తి వేలం వేయబడుతుంది / విక్రయించబడుతుంది మరియు మిగిలిన బకాయిలు ఏవైనా ఉంటే, వడ్డీ మరియు ఖర్చుతో తిరిగి వసూలు చేయబడతాయి.

ప్రదేశము: కృష్ణా జిల్లా (ఆంధ్రప్రదేశ్)
తేదీ: 14/10/2024

సం/- (అధీకృత అధికారి)
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నం.1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నం.71ఎ, పొవై, పాస్పోలి, ముంబై-400087

స్వాధీనత ప్రకటన

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ అధీకృత అధికారియైన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2022) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత/తనఖాదారు/ సహ-రుణగ్రహీతలైన **(1) ఎం/ఎస్. వీసాలక్ష్మి డాక్యుమెంటరీ రైటర్ (రుణగ్రహీత) దానికి యజమానిగా ప్రాతినిధ్యం వహిస్తున్న వి.వి. ఆంజనేయులు (రుణగ్రహీత) (2) శ్రీ వీరాంజనేయులు వేమూరి తండ్రి ఆదిశేషు వేమూరి (సహ-రుణగ్రహీత) (3) శ్రీమతి వేమూరి విష్ణువర్ధిని తండ్రి రమణప్రసాద్ నెరుసు (సహ-రుణగ్రహీత)** లకు నోటీసులో ప్రస్తావించిన మొత్తం బకాయి ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృశ్చిక ఖర్చుల వగైరాలతో కలిసి **17.07.2024** నాటికి **రూ.21,94,949/- (ఇరవై ఒక్క లక్షల తొంభైనాలుగు వేల తొమ్మిది వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే)** లను నోటీసు తేదీ నుండి 60 రోజుల్లో తిరిగి చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ తేదీ : **25 జులై, 2024** న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. మరియు **తేదీ: 27 జులై, 2024**న వార్తాపత్రికలో ప్రచురించడమైనది. రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున దిగువ సంతకందారు నిబంధనల్లో తెలిపిన నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించిన ఆస్తిని **11 అక్టోబరు, 2024** న లాంఛనప్రాయంగా స్వాధీనపర్చుకొనడమైందని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని మరియు ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు, ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృశ్చిక ఖర్చుల వగైరాలతో కలిసి **17.07.2024**నాటికి **రూ.21,94,949/- (ఇరవై ఒక్క లక్షల తొంభైనాలుగు వేల తొమ్మిది వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే)** ల కొరకు **ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు మరియు సాధారణప్రజలను హెచ్చరించడమైనది. హామీగా పెట్టిన ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

షెడ్యూల్-ఎ-
ఆస్తి వివరాలు
(ఎఫ్‌ఎఫ్‌ఎస్‌ఎల్‌కు తనఖా పెట్టిన స్థిరఆస్తి యొక్క వివరాలు)

కృష్ణా జిల్లా గుడివాడ సబ్ రిజిస్ట్రార్, గుడివాడ మున్సిపాలిటీ 13 వార్డులో ఉన్నది. అసెస్‌మెంట్ నం.1068008166, డాక్యుమెంట్ ప్రకారం డి.నం.13/82-బి2, తాజా డినం.13/86, ఆర్.ఎస్.నం.148/3లో నిర్మించిన ఆర్‌సిసి భవనంతో మొత్తం 100 చదరపు గజాల విస్తీర్ణం. సరిహద్దులు: **తూర్పు:** దిడ్ల నారాయణమ్మ మరియు ఇతరుల ఆస్తి, **దక్షిణం:** మున్సిపల్ రోడ్డు, **పడమర:** మాతంగి జామాయమ్మకు చెందిన ఆస్తి, **ఉత్తరం:** మురుగు కాలువ & ఆవల మాతంగి శారద మరియు ఇతరులకు చెందిన ఆస్తి.

శ్రీమతి వేమూరి విష్ణువర్ధిని సొంత ఆస్తి.

ప్రదేశము : కృష్ణా జిల్లా
తేదీ : 11/10/2024

సం/- అధీకృత అధికారి,
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

షూటర్ ముఖేష్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: ఇటీవల పెరు దేశంలో ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) నిర్వ హించిన అంతర్జాతీయ జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీ లలో గుంటూరు నగరానికి చెందిన ముఖేష్ నేలవల్లి అత్యద్భుత మైన ప్రతిభ కనబరిచి 5 స్వర్ణ పతకాలు, 2 కాంస్య పతకాలు కైవ సం చేసుకొని, దేశ చరిత్రలోనే ఒకే ఈవెంట్‌లో అత్యధిక పథ కాలు సాధించిన ఏకైక షూటర్‌గా చరిత్ర సృష్టించాడు. 2024 వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచిన ముఖేష్ నేలవల్లి, స్వస్థలానికి చేరు కున్న సందర్భంలో ద ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్ డైరెక్టర్ అండ్ చీఫ్ కోచ్ నాగిశెట్టి సుబ్రహ్మణ్యేశ్వరరావు, తల్లి దండ్రులు నేలవెల్లి శ్రీనివాసరావు, మాధవి, బంధు మిత్రులు అకాడమీ షూటర్స్ పెద్ద ఎత్తున పాల్గొని విజయవాడ రైల్వే స్టేషన్‌లో ఘన స్వాగతం పలికారు.

త్వరలో అశోక్ లేలాండ్ కంపెనీ కార్యకలాపాలు ప్రారంభం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలో ఏర్పాటైన అశోక్ లేలాండ్ కంపెనీ కార్యకలాపాలు త్వరలో ప్రారంభం అవుతాయని ఎమ్మెల్యే వెంకట్రావు అన్నారు. శుక్రవారం కొలును కొండల్లో కియా కారులో షోరూం ప్రారంభోత్సవంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో పారి శ్రామికవేత్తలకు అవసరమైన వాతావరణాన్ని ప్రభుత్వం కల్పిస్తుంది అన్నారు వచ్చే క్యాబినెట్ సమావేశంలో దీనికై పాలసీల రూపకల్పన జరుగుతుందని తెలిపారు.

ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గన్నవరం: గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు గన్నవరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని పనిచేసే అన్ని శాఖల ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు డ్రైనేజీ రోడ్లు త్రాగునీరు పారిశుద్ధ్యం లాంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు రాజకీయాలతీతంగా అర్హులను లబ్ధిదారులు ఎంపిక చేయాలన్నారు.

మొవ్వలో "సాయి గాయత్రి" జపం

విశాలాంధ్ర-కూచిపూడి : మండల కేంద్రమైన మొవ్వ సత్యసాయి సేవా సమితిలో దసరా నవరాత్రి వేడుకలలో భాగంగామహర్నవమి రోజైన శుక్రవారం నాడు భక్తులు "సాయి గాయత్రి" వేడుకలను నిర్వహించారు. మొవ్వ, మొవ్వ పాలెం తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందుగా సత్య సాయి చిత్రపటాలకు పూజారి కార్యక్రమాలను నిర్వహించారు.

ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్ అడ్డుకుంటాం

– డిసెంబర్ 22 న ఛలో విజయవాడ పంతగాని రమేష్

విశాలాంధ్ర-ఘంటసాల: అవనిగడ్డ నియోజకవర్గ పర్యట నలో ఘంటసాల మండలం దేవరకోట, ఘంటసాల గ్రామాలు మాలమహానాడు, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పంతగాని రమేష్ పర్యటించి ఛలో విజయవాడను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా డా.అంబేద్కర్, స్వర్గీయ పీవీరావు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పంతగాని రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను పరిరక్షించుకుంటామని పిలుపునిచ్చారు. 1935 నుండి వున్న రిజర్వేషన్స్ ఎత్తివేసే కుట్రను మాలమహానాడు ప్రజా పోరాటాల ద్వారా అడ్డుకుంటామన్నారు. ఆగస్ట్ నెలలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును రివ్యూ చేయాలని కోరారు. గతంలో చంద్రబాబు తీసు కొచ్చిన వర్గీకరణపై ఇ.వి.చెన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గౌరవించాలని, కానీ పక్షంలో చంద్రబాబు ప్రభుత్వాన్ని రాష్ట్రంలో ఎదుర్కొంటాం అని, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పల్లెను రాజ్యాంగ పరిరక్షణకు, రిజర్వేషన్ల వర్గీకరణకు, క్రిమిలేయర్‌కు వ్యతిరేకంగా కదిలించే దిశగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నామని, డిసెంబర్ 22న మాల మహానాడు ఛలో విజయవాడను లక్షలాది మందితో నిర్వహిస్తామని, మన కోసం, మన పిల్లల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు పాల్గొనాలన్నారు. జిల్లా మాల ఉద్యోగుల సంఘం, నాయకులు సిహెచ్. ప్రసాద్, ఎస్.రాకేష్, మండల నాయకులు మద్దాల నాగార్జున, శ్రీనివాస్, కొప్పుల అఖిలేష్ పాల్గొన్నారు.

9వ రోజు అమ్మవారి అలంకారాలు

శ్రీకాళికా దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

దేవస్థానంలో శ్రీధైర్యలక్ష్మీ అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

విశాలాంధ్ర - గుడివాడ : విజయ దశమిని పురస్కరించుకుని దేవి శరన్నవరాత్ర మహోత్సవాల 9వరోజు శుక్రవారం అమ్మవారి దేవాలయాలల్లో భక్తులతో కళకళ లాడుతున్నాయి.

శ్రీభీమేశ్వరస్వామి వారి దేవస్థానంలో స్థానిక బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానములో జరుగుతున్న శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవాలల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు శ్రీకళికాదేవి అవతారంలో దర్శనమిచ్చారు. కార్యనిర్వహణాధికారి గోపాలరావుల నేతృత్వంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రీవేణుగోపాలస్వామి వారి దేవస్థానములో : గుడివాడలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానములో శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవలల్లో భాగంగా శ్రీధైర్యలక్ష్మీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మవార్కి విశేషపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కెవి గోపాలరావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వృత్తి విద్య కోర్సులతోనే యువతకు ఉపాధి

విశాలాంధ్ర-అవనిగడ్డ : సాధారణ విద్యతోపాటు వృత్తి విద్యా కోర్సులు చేయడం ద్వారాయువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని జిసిడిఒ సీతామహాలక్ష్మి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10 వ తరగతి విద్యార్థులకు సమగ్ర శిక్ష వారి ఆధ్వర్యంలో వృత్తి విద్యా కోర్సులు శిక్షణ భాగంగా 9 రోజుల నుండి వివిధ బైక్ షోరూంన్ నందు నైపుణ్యాల శిక్షణ జరుగుతున్నది ఈ సందర్భంగాసీతామహాలక్ష్మి గారు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకేషనల్ కోర్సుల పై ప్రత్యేకత చూపుతున్నట్లు యువతను ఒకేషనల్ కోర్సులు పట్ల ఆసక్తిని పెంచుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఒకేషనల్ కోఆర్డినేటర్ రవికాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్ రామయ్య విద్యార్థులు పాల్గొన్నారు

అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడిలోని శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కొనసాగుతున్న శరన్నవ రాత్రి మహోత్సవాలలో భాగంగా కూచిపూడి గ్రామస్తుడు ఉయ్యూరులో స్థిరపడిన పసుమర్తి రామకృష్ణ (పురోహితులు) దంపతులు శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారికి బంగారు ముక్కుపుడకతోపాటు అన్నదానం నిమిత్తం ఐదువేల రూపాయలను దేవాలయ ధర్మకర్తల మండలికి అందజేశారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్ట్ విజయవాడ

I.A. No.825/2024 IN I.A. 104/2021 IN O.S.NO. 1219 /2008

Between:
చాగంటిపాటి గంగాధర గాంధీ & అథర్స్ - పిటిషనర్లు
మరియు
చాగంటిపాటి ధన్వంతరావు & అథెర్స్ - రెస్పాండెంట్స్

టు
1) కాపవరపు శ్రీనివాస్, S/o. (లేట్) పద్మావతి, నివాసము: డో.నెం.31-9-8/7, మాగంటి వారి వీధి మారుతీ నగర్, విజయవాడ -520004, ఎన్.టీ.ఆర్. డిస్ట్రిక్ట్, ఆంధ్రప్రదేశ్. (11వ రెస్పాండెంట్)
2) కాపవరపు రేణుక, D/o. (లేట్) పద్మావతి, నివాసము: డో.నెం.31-9-8/7, మాగంటి వారి వీధి, మారుతీ నగర్, విజయవాడ -520004, ఎన్.టీ.ఆర్. డిస్ట్రిక్ట్, ఆంధ్రప్రదేశ్. (12వ రెస్పాండెంట్)
3) కాపవరపు లక్ష్మి, D/o. (లేట్) పద్మావతి, నివాసము: డో.నెం. 31-9-8/7, మాగంటి వారి వీధి మారుతీ నగర్, విజయవాడ -520004, ఎన్. టీ. ఆర్. డిస్ట్రిక్ట్, ఆంధ్రప్రదేశ్. (13వ రెస్పాండెంట్)

పై నెంబర్ దావా పిటిషన్లో పలుమార్లు సమన్లు పంపినప్పటికీన్నీ మీరు పై కోర్టువారి ఎదుట హాజరు కానందున మీరు ది.17-10-2024వ తేదీన ఉదయం గం.10-30ని॥లకు పై కోర్ట్ వారి ఎదుట హాజరు కావలెను. లేని యెడల మీ పరోక్షములో తగిన ఉత్తర్వులు జారీ చేయుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్ట్ వారి అనుమతితో)

ఎస్.వి.నాగేంద్ర ప్రసాద్
పిటిషనర్ తరపు న్యాయవాదులు
విజయవాడ, ది.10-10-2024.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్ట్, విజయవాడ

I.A. No.823/2024 IN I.A. 104/2021 IN O.S.NO. 1219 /2008

Between:
చాగంటిపాటి గంగాధర గాంధీ & అథర్స్ - పిటిషనర్లు
మరియు
చాగంటిపాటి ధన్వంతరావు & అథర్స్ - రెస్పాండెంట్స్

టు
1) కాపవరపు శ్రీనివాస్, S/o. (లేట్) పద్మావతి, నివాసము: డో.నెం.31-9-8/7, మాగంటి వారి వీధి మారుతీ నగర్, విజయవాడ -520004, ఎన్.టీ.ఆర్. డిస్ట్రిక్ట్, ఆంధ్రప్రదేశ్. (11వ రెస్పాండెంట్)
2) కాపవరపు రేణుక, D/o. (లేట్) పద్మావతి, నివాసము: డో.నెం.31-9-8/7, మాగంటి వారి వీధి, మారుతీ నగర్, విజయవాడ -520004, ఎన్.టీ.ఆర్. డిస్ట్రిక్ట్, ఆంధ్రప్రదేశ్. (12వ రెస్పాండెంట్)
3) కాపవరపు లక్ష్మి, D/o. (లేట్) పద్మావతి, నివాసము: డో.నెం. 31-9-8/7, మాగంటి వారి వీధి మారుతీ నగర్, విజయవాడ -520004, ఎన్. టీ. ఆర్. డిస్ట్రిక్ట్, ఆంధ్రప్రదేశ్. (13వ రెస్పాండెంట్)

పై నెంబర్ దావా పిటిషన్లో పలుమార్లు సమన్లు పంపినప్పటికీన్నీ మీరు పై కోర్టువారి ఎదుట హాజరు కానందున మీరు ది.17-10-2024వ తేదీన ఉదయం గం.10-30ని॥లకు పై కోర్ట్ వారి ఎదుట హాజరు కావలెను. లేని యెడల మీ పరోక్షములో తగిన ఉత్తర్వులు జారీ చేయుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్ట్ వారి అనుమతితో)

ఎస్.వి.నాగేంద్ర ప్రసాద్
పిటిషనర్ తరపు న్యాయవాదులు
విజయవాడ, ది.10-10-2024.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్ట్, విజయవాడ

I.A. No.824/2024 IN I.A. 104/2021 IN O.S.NO. 1219 /2008

Between:
చాగంటిపాటి గంగాధర గాంధీ & అథర్స్ - పిటిషనర్లు
మరియు
చాగంటిపాటి ధన్వంతరావు & అథర్స్ - రెస్పాండెంట్స్

టు
1) కాపవరపు శ్రీనివాస్, S/o. (లేట్) పద్మావతి, నివాసము: డో.నెం.31-9-8/7, మాగంటి వారి వీధి మారుతీ నగర్, విజయవాడ -520004, ఎన్.టీ.ఆర్. డిస్ట్రిక్ట్, ఆంధ్రప్రదేశ్. (11వ రెస్పాండెంట్)
2) కాపవరపు రేణుక, D/o. (లేట్) పద్మావతి, నివాసము: డో.నెం.31-9-8/7, మాగంటి వారి వీధి, మారుతీ నగర్, విజయవాడ -520004, ఎన్.టీ.ఆర్. డిస్ట్రిక్ట్, ఆంధ్రప్రదేశ్. (12వ రెస్పాండెంట్)
3) కాపవరపు లక్ష్మి, D/o. (లేట్) పద్మావతి, నివాసము: డో.నెం. 31-9-8/7, మాగంటి వారి వీధి మారుతీ నగర్, విజయవాడ -520004, ఎన్. టీ. ఆర్. డిస్ట్రిక్ట్, ఆంధ్రప్రదేశ్. (13వ రెస్పాండెంట్)

పై నెంబర్ దావా పిటిషన్లో పలుమార్లు సమన్లు పంపినప్పటికీన్నీ మీరు పై కోర్టువారి ఎదుట హాజరు కానందున మీరు ది.17-10-2024వ తేదీన ఉదయం గం.10-30ని॥లకు పై కోర్ట్ వారి ఎదుట హాజరు కావలెను. లేని యెడల మీ పరోక్షములో తగిన ఉత్తర్వులు జారీ చేయుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్ట్ వారి అనుమతితో)

ఎస్.వి.నాగేంద్ర ప్రసాద్
పిటిషనర్ తరపు న్యాయవాదులు
విజయవాడ, ది.10-10-2024.

"విన్నింగ్ స్ట్రాటజీస్ ఫర్ కాంపిటేటివ్ ఎగ్జామినేషన్"

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ వి.ఎస్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ & పీజీ కళాశాలలో ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన ఆన్‌లైన్ వర్క్ షాప్ శుక్రవారంతో ముగిసింది. విద్యార్థులకు విన్నింగ్ స్ట్రాటజీస్ ఫర్ కాంపిటేటివ్ ఎగ్జామినేషన్స్" అంశం ద్వారా ఇంగ్లీష్ రీజనింగ్ అండ్ అర్థమెటిక్ ఆర్.ఆర్.బి ఎగ్జామినేషన్ ఉపయోగపడే రీతిలో విద్యార్థులకు కోచింగ్ ఇచ్చారు. ప్రోగ్రాం రిసోర్స్ పర్సన్స్‌గా పైనీ అకాడమీ డీ.వి.వి. శ్రీనివాసరావు మరియు బృందం, ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఫస్ట్ వీక్ ప్రొఫెసర్ కె. నిరూపరాణి పాల్గొన్నారు. కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎస్ మాధవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.ఆర్ మంజుల, కన్వీనర్ డాక్టర్ ఏ వి వి మల్లేశ్వ రమ్మ, ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ హెచ్‌వోడి & జేకేసి కోఆర్డినేటర్ వై సునీత, టెక్నికల్ అండ్ అల్ సపోర్ట్ డి సురేష్, విజయవాడ ఎస్ఆర్ఆర్ & సీవీఆర్, ప్రభుత్వ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సరస్వతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-పెదకాకాని : సరస్వతి ఫౌండేషన్ ఫౌండర్ సరస్వతి ఆధ్వర్యంలో 60 మంది గంగిరెద్దుల నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండర్ సరస్వతి మాట్లాడుతూ పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ సరస్వతి ఫౌండేషన్ 2019లో స్థాపించానని అప్పటినుంచి నాకున్న పరిధిలో పేదలకు అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఫౌండేషన్ ముందుకు తీసుకెళ్లడానికి దాతలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో భగత్ సింగ్ పాల్గొన్నారు.

మహిషాసురమర్దినిగా అమ్మవారు

విశాలాంధ్ర-యద్దనపూడి : మండలంలోని సొలస గ్రామంలో బ్రహ్మంగారి గుడిలో ఏర్పాటుచేసిన అమ్మవారు శుక్రవారం మహిషాసుర మర్దని అవతారంలో భక్తులను తరింపచేశారు.

15న హ్యుందయ్ ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ప్రారంభం

విశాలాంధ్ర - గుంటూరు: ఈనెల 15న హ్యుందయ్ మోటర్ ఇండియా (కంపెనీ) తమ షేర్ల ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌ను ప్రారంభించనుంది. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ దానికి ఒక పని రోజు ముందున, 14వ తేదీన ఉంటుంది. బిడ్, ఆఫర్ ముగింపు ఈనెల 17న ఉంటుంది. క్రిసిల్ నివేదిక ప్రకారం సీవై2023లో ప్యాసింజర్ వాహనాల అమ్మకాలపరంగా ప్రపంచం లోనే మూడో అతి పెద్ద ఓఈఎంగా ఉన్న హ్యుందయ్ మోటర్ గ్రూప్‌లో హ్యుందయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ భాగంగా ఉంది. ఐపీవోకి సంబంధించి ఒక్కో షేరుకు ధర శ్రేణి రూ. 1,865 నుంచి రూ. 1,960 వరకు ఉంటుంది. కనీసం ఏడు ఈక్విటీ షేర్లకు, ఆ తర్వాత ఏడు ఈక్విటీ షేర్ల గుణిజాల్లో బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. కంపెనీ యొక్క షేర్లు బీఎస్ఈ లిమిటెడ్ (బీఎస్ఈ), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఈ) స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ చేయబడతాయి.

టొయోటా నుంచి అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం), అర్బన్ క్రూయిజర్ హైరైడర్ 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్'ని పరిచయం చేసింది. ఇందులో ప్రత్యేకమైన టొయోటా జెన్యూన్ యాక్సెసరీస్ (టిజిఏ) ప్యాకేజ్‌లు ఉన్నాయి. 2022లో విడుదల అయినప్పటి నుండి, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ దాని అత్యాధునిక సాంకేతికత, డైనమిక్ పనితీరు, అత్యుత్తమ ఇంధన సామర్థ్యంతో దేశవ్యాప్తంగా వినియోగదారుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఈ ప్రత్యేక ఆవిష్కరణలో భాగంగా, ఈనెల 31 వరకు భారతదేశంలోని డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంచబడిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్‌ను ఎంచుకునే కస్టమర్ల కోసం రూ. 50,817 విలువైన కాంప్లిమెంటరీ ప్యాకేజీని టికెఎం అందిస్తోంది.

14 నుంచి జిల్లా స్థాయి పోటీలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేది నుంచి 22వ తేది వరకు యు-14, యు-17 బాలబాలికలకు వివిధ క్రీడలలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.రవి ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. 14న స్కేటింగ్ క్రీడలో యు-11, యు-14, యు-17 క్యాటగిరిలో బాలబాలికలకు గుంటూరు బీఆర్ స్టేడియంలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 15న వాలీబాల్ యు-17 బాలబాలికలకు వేజెండ్ల జడ్పీహెచ్ఎస్‌లో, ఫెన్సింగ్ యు-14, యు-17 బాలబాలికలకు గుంటూరు బీఆర్ స్టేడియంలో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 16న జిమ్నాస్టిక్స్ యు-14, యు-17 బాలబాలికలకు గుంటూరు బీఆర్ స్టేడియం, ఫుట్‌బాల్ యు-14 బాలబాలికలకు నందిగామ జడ్పీహెచ్ఎస్‌లో, బాల బాట్మింటన్ యు-14, యు-17 బాలికలకు శావల్యాపురం జడ్పీహెచ్ఎస్‌లో పోటీలు ఉంటాయన్నారు. 18న చెస్ యు-14, యు-17 బాలబాలికలకు గుంటూరు చౌత్రా గర్ల్స్ హైస్కూల్‌లో, కబడ్డీ యు-17 బాలబాలికలకు చిన్నకాకాని జడ్పీహెచ్ఎస్‌లో, 19న హ్యాండ్ బాల్ యు-14 బాలబాలికలకు, యు-17 బాలికలకు నారాకోడూరు జడ్పీహెచ్ఎస్‌లో, హాకీ యు-14, యు-17 బాలబాలికలకు చెరువు జమ్ములపాలెం జడ్పీహెచ్ఎస్‌లో, బాల్ బ్యాట్మింటన్ యు-14, యు-17 బాలబాలికలకు పసుమర్రు జడ్పీహెచ్ఎస్‌లో, బాలబాలికలకు రొంపిచర్ల జడ్పీహెచ్ఎస్‌లో పోటీలు నిర్వహి ంచనున్నట్లు వివరించారు. అదేవిధంగా 21న బేస్ బాల్ యు-14, యు-17 బాల బాలికలకు మందపాడు జడ్పీ హెచ్ఎస్‌లో, కబడ్డీ యు-14 బాలబాలికలకు పిట్లవాని పాలెం జడ్పీహెచ్ ఎస్‌లో, 22న టెన్నిస్, సాఫ్ట్ టెన్నిస్ యు-14, యు-17 బాల బాలికలకు గుంటూరు బీఆర్ స్టేడియంలో, ఆర్చరీలో యు-14, యు-17 బాలబాలి కలకు గుంటూరు బీఆర్ స్టేడియంలో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

దుర్గతి నాశిని... మహాశక్తి మహిషాసుర మర్దిని

విశాలాంధ్ర-రెంటచింతల : దేవి ఆరాధనలతో సాగిన నవరాత్రులు ముగింపు దశకు చేరుకున్నాయి. శరన్నవరాత్రులలో చివరి తొమ్మిదో రోజు ఆశ్వయుజ శుద్ధ నవమి ఎంతో మహిమాన్వితమైనది కావడంతో అమ్మవారు పలు ఆలయాలు, మండపాలలో మహిషాసుర మర్దిని అలంకారంలో దర్శన మిచ్చారు. అసుర ప్రవృత్తిని అణచివేసే మహాశక్తి మహిషాసుర మర్దిని. లోక కంటకుడైన మహిషాసుర్ని వధించటానికి దేవతలందరూ తమ తమ శక్తులను ధారపోయడంతో జగన్మాత ఈ రూపం దాల్చిందని పురాణాలు చెబుతున్నాయి. ఉగ్రరూపంతో, చేతిలో త్రిశూలం, సింహవాహినియైన అమ్మవారు దుష్ట శిక్షణ గావిస్తున్నట్లుగా భక్తులకు దర్శనమిస్తోంది. మహిషాసుర మర్దిని స్తోత్రం, లలితా సహస్రనామ స్తోత్రంతో భక్తులు షోడశోపచార పూజలు చేసి అమ్మవారి కరుణాకటాక్షాలు కోరారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

వరద బాధితుల కోసం భారీగా విరాళాలు

- లోకేష్‌ని కలిసి చెక్కులు అందజేసిన ప్రముఖులు

విశాలాంధ్ర-విజయవాడ: వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు పెద్దఎత్తున స్పందిస్తున్నారు. పలువురు ప్రముఖులు శుక్ర వారం మంత్రి లోకేష్‌ను కలిసి చెక్కులు అందజేశారు. సంతనూతల పాడు ఎమ్మెల్యే బి.విజయకుమార్ రూ. 1,27,34, 809, చిలకలూర పేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు రూ. 20,36,116, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రూ. 8,81,748, కందు కూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రూ. 4,65,726, వాసి రెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ తరపున వాసిరెడ్డి విద్యాసాగర్ రూ. 10, 00,000, ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజెస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ తరపున 31,50,000, కేకేఆర్ అండ్ కేఎస్ఆర్ ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తరపున రూ. 10,00,000, చెరుకూరి నారాయణరావు రూ. 10,116, కంచెర్లపల్లి సతీష్ రూ. 1,00,000, నందిపాటి జోగారావు రూ. 1,92,000 లు సీఎంఆర్ఎఫ్ చెక్కులను లోకేష్‌కి అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

ఎక్సైజ్ స్టేషన్‌ను అసిస్టెంట్ కమిషనర్ పరిశీలన

విశాలాంధ్ర-పెదకూరపాడు : పెదకూరపాడు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను స్టేట్ టాస్క్ ఫోర్స్ అసిస్టెంట్ కమిషనర్ ఎం.సుధాకర్ రెడ్డి, జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఎం.రవి కుమార్ రెడ్డి, జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ జి.సూర్యనారాయణ శుక్రవారం పరిశీలించారు. పరిశీలన అనంతరం వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో రికార్డులన్నీ సక్రమంగా ఉన్నాయన్నారు. షాపుల దరఖాస్తులను ఏడు గంటల వరకు మాత్రమే తీసుకో వాలన్నారు. తరువాత 12 గంటల వరకు దరఖాస్తులకు టోకెన్ల కేటాయింపు జరుగుతుందన్నారు. 14వ తేదీ డ్రా తీయడం జరుగుతుందని వివరించారు. వారి వెంట సీఐ వి.శ్రీనివాసులు, ఎస్ఐ డీపీ హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

దొరికిన సన్నీ మృతదేహం

విశాలాంధ్ర-అమరావతి : మండల పరిధిలోని మల్లాది గ్రామ ఎస్సీ కాలానికి చెందిన నందూరి మేరీ బాబు కుమారుడు సన్నీ(18) మల్లాది గ్రామ ప్రక్కనే ఉన్న కృష్ణా నదికి స్నానం చేసేందుకు బుధవారం మధ్యాహ్నం వెళ్ళాడు. స్నానానికి నదిలో దిగడంతో నది ప్రవాహం తీవ్రంగా ఉండటంతో నదిలో కొట్టుకుపోయాడు. విషయాన్ని అమరావతి పోలీసులకు తెలుపగా అమరావతి సీఐ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం నుంచి గాలింపు చర్యలు చేపట్టారు. శుక్రవారం మండల పరిధిలోని ధరణికోట గ్రామం వద్ద కృష్ణా నదిలో సన్నీ మృతదేహం నీటిపై తేలటాన్ని మత్స్యకారులు గమనించారు. విషయాన్ని పోలీసులకు తెలపడంతో సన్నీ మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చి అనంతరం అమరావతి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ప్రమాదవశాత్తు జరిగిన ఘటనపై కేసు నమోదు చేసి స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

లోక్‌నాయక్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

విశాలాంధ్ర-విజయవాడ: స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ విధానాలపై అకుంఠిత దీక్షతో పోరాటం సాగించిన లోక్ నాయక్ జయ ప్రకాష్ నారాయణను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని సెంట్రల్ నియోజక వర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సూచిం చారు. లోక్ నాయక్ 122 వ జయంతి సందర్భంగా నగరంలోని తుమ్మలపల్లి కళా క్షేత్రం సమీపంలోని పార్క్‌లో ఉన్న జయప్రకాష్ విగ్రహం వద్ద శుక్ర వారం సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బొండ ఉమ మాట్లాడుతూ దివంగత నందమూరి తారక రామారావు కూడా లోక్ నాయక్ స్ఫూర్తి తోనే 1982 లో తెదేపా ను స్థాపించారని, నేటి చంద్రబాబు పాలనలో సైతం పేద దళిత వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నామని అన్నారు. లోక్ నాయక్, రామ్ మనోహర్ లోహియా, స్మారక కమిటీ అధ్యక్షులు ఉడా మాజీ ఛైర్మన్ తూమాటి ప్రేమ్ నాథ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం రోజుల్లో మహాత్మా గాంధీ పిలుపు మేరకు క్విట్ ఇండియా ఉద్యమానికి నాయకత్వం వహించిన లోక్ నాయక్, లోహియా వంటి ఆనాటి యువకులు పాలక కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న నియంతృత్వ వైఖరి కి వ్యతిరేకంగా సోషలిస్టు పార్టీ, లోక్ దళ్, జన సంఘ్, బీఎస్పీ, ఎస్పీ వంటి పార్టీలు అన్నిటినీ ఒక వేదిక మీదకు తెచ్చిన ఘనత వారిదే అని గుర్తు చేశారు. బీహార్‌లో అవినీతి, నిరుద్యోగంకు వ్యతిరేకంగా పోరాడిన ఆయనకు లోక్ నాయక్ అనే బిరుదు వచ్చిందని అన్నారు. కార్యక్రమంలో స్మారక కమిటీ కార్యదర్శి దొడ్డ హేమంత్, ఆచార్య ఎన్ జి రంగా స్మారక కమిటీ కార్యదర్శి జి ధనశేఖర్, సయ్యద్ రఫీ, పరిసపోగు రాజేష్, స్వామి చరణ్, కిషోర్ లక్ష్మయ్య నాయుడు సాంబశివరావు, కాకు మల్లికార్జున్ తదితరులు హాజరయ్యారు. తొలుత లోక్ నాయక్ విగ్రహానికి బొండా ఉమ, ప్రేమ్ నాథ్ లు పూల దండలతో నివాళులు అర్పించారు.

అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య



విశాలాంధ్ర-దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని నడికుడిలో ఓ యువకుడు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కుర్చేటి నరేంద్ర(24) వ్యవసాయం చేస్తూ తల్లిదండ్రులకు ఆసరాగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో సొంత పొలానికి తోడు కొంత కౌలు పొలం కూడా తీసుకొని ఏటా వ్యవసాయం చేస్తున్నాడు. అయితే ప్రకృతి సహకరించకపోవడంతో పంట దిగుబడి లేక ఢీలా పడిపోయాడు. గతేడాదికి తోడు ఈ ఏడాది కూడా అదే పరిస్థితి నెలకొంది. దాంతో వ్యవసాయం కోసం చేసిన అప్పులు పెరిగి పోయి రూ.6 లక్షలకు చేరుకున్నాయి. పొలం పెట్టుబడుల కోసం చేసిన ఈ అప్పులు తీర్చే పరిస్థితి కనిపించక పోవడంతో గురువారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లిదండ్రులకు ఇద్దరు సంతానం. వారిలో చిన్న కుమారుడు నరేంద్ర. ఇతనికి పెళ్ళి కాలేదు. చేతికి అందివచ్చిన కుమారుడు కళ్ళెదుటే చనిపోవడంతో ఆ తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు తల్లడిల్లుతున్నారు. తెల్లారితే దసరా పండగ అవడంతో ఇంట్లో సందడి నెలకొన్న సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. దాంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. దేవుడు అన్యాయం చేశాడయ్యా అంటూ వారంతా కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. బాధిత కుటుంబ సభ్యులు శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఆ ఇంటిని సందర్శించి మృతదేహాన్ని పరిశీలించారు. పంచనామా నిమిత్తం గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై పాపారావు తెలిపారు.

కూటమి పాలనతో ప్రజలు భయాందోళన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టడం ఇకనైనా మానుకోవాలని తూర్పు నియోజకవర్గ వైస్సార్ సీపీ సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం గుంటూరు సబ్ జైల్లో ఉన్న బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ అస్వస్థ తకు గురై గుంటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నారని తెలియడంతో హుటాహుటిన ఆస్పత్రికి డిప్యూటీ మేయర్, నగర అధ్యక్షులు డైమండ్ బాబు, తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ నాయకులతో కలిసి ఆసుపత్రికి వచ్చి పరామర్శించారు.